بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ     وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 3

సంచిక 50

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

13 డిసంబర్ 2018, 05 రబిఉ స్సాని 1440, హి.ఖ, 13 ఫతహ్ 1397, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ॥జత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَا يُكَلِّفُ اللّٰهُ نَفْسًا اِلَّا وُسْعَهَا ۭ لَهَا مَا كَسَبَتْ وَعَلَيْهَا مَا اكْتَسَبَتْ ۭ رَبَّنَا لَا تُؤَاخِذْنَآ اِنْ نَّسِيْنَآ اَوْ اَخْطَاْنَا ۚ

మోయలేని భారం ఏ వ్యక్తి మీద కూడ అల్లాహ్ వేయడు. అతడు సంపాదించినది అతనిదే. తాను చేసిన దుష్కృతులకు అతడే శిక్ష అనుభవించును. ఓ మా ప్రభువా! మేము మరచినను, తప్పు చేసినను మమ్ములను శిక్షింపకుము.

(అల్ బఖ్రాహ్ :287)

సయ్యదినా హ॥జత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఒకవేళ ఏదేని హదీస్ బలహీనముగా ఉన్నను, అది ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్నచో అట్టి హదీస్‌ను స్వీకరించుము. ఎందుకనగా ఖుర్ఆన్ దానిని బలపరుస్తుంది. ఒకవేళ ఏదేని హదీస్ భవిష్యవాణి రూపంలో ఉండి, హదీస్ వెల్లడించు వారి దృష్టిలో బలహీనముగా ఉన్నచో అట్టి హదీస్ మీకాలంలో లేదా మీకన్న ముందు కాలంలో పూర్తి గావించబడినచో అట్టి హదీస్‌ను సత్యమైనదని విశ్వసించుము.**

**ఉపదేశము: హ॥జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

సూరహ్ ఫాతియా అనబడే ఈ దుఆ ఇంజీల్ దుఆకన్న పూర్తి భిన్నముగా పవిత్రముగా ఉన్నది. ఎందుకనగా భూమండలంపై ప్రస్థుతం దేవుని సామ్రాజ్యం లేదని తిరస్కరించబడింది. కావున ఇంజీల్ ప్రకారముగా దేవుని కరుణా, దయా, సంరక్షణ, మంచి చెడుల ప్రతిఫలమునిచ్చు ఏ లక్షణము భూమండలంపై పని చేయడం లేదు. అందుకు కారణం ఇప్పటి వరకు భూమండలంపై దేవుని సామ్రాజ్యం విస్తరించలేదు. కాని ఫాతిహా అధ్యాయము ప్రకారము భూమండలంపై కూడ దేవుని సామ్రాజ్యమే కొనసాగుతుంది. అందుకోసమే ఫాతిహా అధ్యాయములో చక్రవర్తిత్వపు విశిష్టతలన్ని తెలుపబడినవి. ప్రజల శ్రేయస్సుకు పాటుపడే ఈ విశిష్టతలన్నియు ఒక చక్రవర్తిలో ఉండవలెనని తెలుస్తుంది. కావున ఫాతిహా అధ్యాయములో సకల లోకాల సంరక్షకుడు అనే పదం ఈ విశిష్టతకు సాక్ష్యమిస్తుంది. ఒక చక్రవర్తికి ఉండవలసిన మరొక విశిష్ట లక్ష్యణమేమనగా తమ రాజ్య ప్రజలకు, వాస్తవ్యులకు కావలసిన నిత్యవసర వస్తువులను ఎలాంటి ప్రతి ఫలం ఆశించకుండా వారికి అందుబాటులోకి తీసుకురావలెను. కావున “ అర్రహ్మాన్ ” అనే పదం ఈ విశిష్టతను సూచిస్తుంది. ఒక చక్రవర్తికి ఉండవలసిన మూడవ విశిష్ట లక్షణమేమనగా, తమ రాజ్య ప్రజలు తమ ప్రయత్నాల ద్వారా ఏదేని కార్యక్రమమును పూర్తి చేయకున్నచో, దానిని పూర్తి చేయుటకు తగిన సహాయ సహకారములను అందించవలెను. కావున “ అర్రహీం” అనే పదం ఈ విశిష్టతను సూచిస్తుంది. ఒక చక్రవర్తికి ఉండవలసిన నాలుగో విశిష్టత ఏమిటనగా, ప్రతిఫలం నిచ్చుటకు, శిక్షించుటకు పూర్తి అధికారంను కలిగి ఉండవలెను. తద్వారా అతని రాజకీయ పరిపాలన వ్యవహారములో ఎలాంటి ఆటంకములు ఏర్పడకుండా ఉండును. కావున “ మాలిక్ యౌమిద్దీన్” అనే పదం ఈ విశిష్టతను సూచిస్తుంది.సారంశమేమనగా పైన తెలుపబడిన అధ్యాయములోఒక చక్రవర్తికి ఉండవలసిన విశిష్టతలన్నింటిని ప్రస్తావించడం జరిగింది. వీటి ద్వారా తెలుపనదేమనగా ఈ భూమండలంపై దేవుని సామ్రాజ్యం మరియు అతని చక్రవర్తిత్వం గలదు. కావున ఈ భూమండలంపై అతని రబూబియత్ (సంరక్షణ) గలదు, అతని రహ్మానియత్ (కరుణా) గలదు, అతని రహీమియ్యత్ (దయాగుణం) గలదు. ఆపై సహాయము నందించు పరంపర కూడ గలదు. శిక్షించు పరంపర కూడ గలదు. ఒక విధముగా చెప్పదలచినచో ఒక చక్రవర్తికి ఉండవలసిన లక్షణాలన్ని ఈ భూమండలంపై దేవుని పరిపాలనలో మనకు కనిపించును. ఒక్క అణువు కూడ అతని ఆదేశం నుండి బయటలేదు. అన్ని ఫలాలు అతని ఆధినములోనే ఉన్నవి. అన్ని కరుణలు అతని చేతులలోనే ఉన్నవి. కాని ఇంజీల్ మాత్రం దేవుని సామ్రాజ్యం ఇంకా మీలో స్థిరపడలేదని, దాని రాకకోసం మీరు దేవున్ని యాచించండి, ఫలితముగా అది వస్తుందని నేర్పుతుంది. అనగా దేవుడు ఇప్పటి వరకు ఈ భూమండలపు యజమాని కాదు, అతని రాజ్యం ఇక్కడలేదు. అలాంటప్పుడు అలాంటి దేవుడి నుండి ఏమి ఆశించవచ్చును. కావున వినండి, అర్థం చేసుకోండి, ఇందులోనే గొప్ప విజ్ఞత ఉంది. ఏ విధముగానైతే ఆకాశపు అణువణువు దేవుని చక్రవర్తిత్వంలో ఉన్నదో అదే విధముగా భూమండలపు అణువణువు కూడ దేవుని ఆధీనంలో, అధికారంలో ఉన్నది. ఏ విధముగానైతే ఆకాశంలో అతనికి వైభవోపేతమైన ప్రాచుర్యమున్నదో అదే విధముగా ఈ భూమండలంపై కూడ అతనికి వైభవోపేతమైన ప్రాచుర్యమున్నది. ఆకాశపు ప్రాచుర్యం ఒక విశ్వాస ప్రక్రియ. సాధారణ వ్యక్తులెవరు ఆకాశముపైకి వెళ్ళి అతని వీక్షించలేదు. కాని భూమండలంపై దేవుని చక్రవర్తిత్వపు ప్రాచుర్యం గలదు. ఇది ప్రతి ఒక్కరి కన్నులకు ఎంతో స్పష్టముగా కనుపించును. ప్రతి వ్యక్తి అతడు ఎంతటి ధనవంతుడైనను, అతని అభిరుచికి భిన్నముగా మరణపు ద్రావణంను త్రాగవలసినదే. ఆ చక్రవర్తి యొక్క స్వచ్ఛమైన ఆదేశపు ప్రభావం ఈ భూమిపై ఏ విధముగా ఉందో చూడండి. ఆదేశము రాగానే ఏ ఒక్కరు కూడ ఆ ఆదేశాన్ని ఒక్క క్షణం కోసం కూడ తప్పించలేరు. అతి భయంకరమైన, చికిత్స లేని రోగాలు వచ్చినచో వాటిని ఏ వైద్యుడు కూడ దూరం చేయలేడు. కావున అతని ఏ ఆదేశము రద్దు కాబడనటువంటి దేవుని చక్రవర్తిత్వపు ప్రభావం ఈ భూమండలంపై ఎంతగా ఉన్నదో ఒక్కసారి ఆలోచించండి. అలాంటప్పుడు దేవుని రాజ్యం ఈ భూమండలంపై ప్రస్థుతం లేదు, కాని రాబోవు రోజులలో ఏర్పడునని ఎందుకు ప్రచారం చేస్తున్నారు. ఈ కాలంలో దేవుని ఆకాశ ఆదేశం ప్లేగ్ వ్యాధి రూపంలో ఏ విధముగా భూమండలంను కుదుపుతుందో చూడండి. ఫలితముగా ఇది అతని మసీహ్ మౌవూద్ కొరకు ఒక సంకేతముగా నిలుచును. అతని ఆకాంక్ష లేకుండానే దీనిని దూరం చేయువారెవరు. అయినా కూడ భువిపై అతని రాజ్య స్థాపన జరగలేదని ఎందుకంటున్నారు. హాః ఒక దుష్టుడు ఈ భూమండలంపై ఒక ఖైది వలే జీవితంను గడుపును. పైగా ఎన్నడు మరణించ కూడదని కోరుకుంటాడు. కాని దేవుని స్వచ్ఛమైన సార్వభౌమాధికారం అతనిని నాశనం చేస్తుంది. అలా చివరికి ఆ దుష్టుడు మృత్యువు ఒడిలో చిక్కుకొనును. అయినా కూడ భువిపై దేవుని చక్రవర్తిత్వం లేదని ఎలా చెప్పగలరు. దేవుని ఆదేశంతో ఈ భువిపై ఒక్క క్షణంలోనే కొన్ని కోట్ల మంది మానవులు మరణిస్తారు, అతని కోరిక మేరకు కోట్లాది మంది జన్మిస్తుంటారు. కోట్లాది మంది అతని ప్రీతి వలన పేదరికం నుండి సంపన్నులుగా, సంపన్నుల నుండి పేదవారిగా పరివర్తనం చెందుతారు, అయినా కూడ భువిపై దేవుని చక్రవర్తిత్వం లేదని ఎలా చెప్పగలరు. ఆకాశంలో కేవలం దేవదూతలే ఉంటారు. కాని భూమండలంపై మానవులతో పాటు దేవునికి సహాయకులుగా, అతని సామ్రాజ్యంనకు సేవకులుగా మరియు మానవుల వివిధ రకాల పనులను కాపాడుటకు దేవదూతలుంటారు. వారు ఎల్లప్పుడు దేవుని పట్ల విధేయతను కనబరుస్తారు. వారి నివేధికలను ఎప్పటికప్పుడు దేవునికి పంపుతుంటారు. అయినా కూడ ఈ భూమండలంపై దేవుని చక్రవర్తిత్వం లేదని ఎలా చెప్పగలరు. వాస్తవానికి దేవుడు ఈ భూమండలపు చక్రవర్తిత్వంతోనే ఎక్కువగా గుర్తింపబడుతాడు. ఎందుకనగా ఆకాశపు రహస్యాలన్నియు గోప్యముగా ఉంటాయి, ఎవరికి కనిపించవు. ఒకరకముగా చెప్పదలచినచో నేటి కాలపు క్రైస్తవులు, వారి తత్వవేత్తలు ఇంజీల్‌లో పేర్కొనట్లుగా దేవుని సామ్రాజ్యానికి పునాదులైన ఆకాశమనేది ఏది లేదు అనే ఒక అభిప్రాయాన్ని కల్గియున్నారు. కాని ప్రస్తుతం భూగోళపు ఒక భాగం మన కాళ్ల క్రింద గలదు. కొన్ని వేల విధి ధర్మపు సంకేతాలు దానిపై బహిర్గత మవుచున్నాయి. ఈ మార్పులు చేర్పులు, దుర్ఘటణలు, వినాశాలు అన్ని ఏదో ఒక ప్రత్యేక యజమాని ఆదేశముతోనే జరుగుతున్నాయని అర్థం చేసుకోలేరా?. అయినా కూడ ఈ భూమండలంపై దేవుని చక్రవర్తిత్వం లేదని ఎలా చెప్పగలరు?. నేటి కాలంలో ఒకవైపు క్రైస్తవులు ఆకాశాన్ని తిరస్కరిస్తున్న సమయంలో ఇలాంటి బోధనలు బోధించడం సవ్యం కాదు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (సవరణ తరువవాత కిస్తీయే నూహ్)

అదే విధముగా ఇంజీల్‌లో మీరు ఈ విధముగా దుఆ చేయగలరని గలదు. ఆకాశము మీద ఉన్నటు వంటి ఓ నా తండ్రి! నీ నామముతో పరిశుద్ధము కలుగు గాక!, నీ చక్రవర్తిత్వమే వచ్చును గాక!. ఆకాశము మీద నీకు అధికారము ఉన్నట్లే ఈ భూమండలంపై కూడ నీ అధికారమే కొనసాగును గాక!. మన ప్రతి దినపు రొట్టెలను ఈ రోజు మాకు ప్రసాదించుము. వేము ఏ విధముగా మా ఋణగ్రస్థులకు ఋణమునిచ్చెదమో నీవు కూడ మాకు ఋణమును ప్రాదించుము. మమ్ములను పరీక్షించకుము. కేవలం చెడు నుండి రక్షించుము. ఎందుకనగా చక్రవర్తిత్వం, అధికారము, గొప్పదనం ఎల్లప్పుడు నీదే కొనసాగును. కాని పవిత్ర ఖుర్‌ఆన్ భూమండలంపై అధికారం లేదని చెప్పకుండా ఆకాశములోనే కాకుండా భూమండలంపై కూడ దేవుని పరిశుద్ధ కీర్తనలు కొనసాగుచున్నాయని చెబుతుంది. చెప్పినట్లుగా వ ఇన్ మిన్ షైఇన్ ఇల్లా యుసబ్బిహు బిహమ్‌దిహి (బనీ ఇస్రాయీల్ :45) యుసబ్బిహు లిల్లాహి మాఫిస్సమావాతి వల్ అర్‌జి. (జుమా: 2) అనగా ఆకాశము మరియు భూమండలంలోని అణవణువు దేవుని పరిశుద్దతను, స్తోత్రములను కొనియాడు చున్నవి. వాటిలో ఉన్నదంతయు పరిశుద్ధతను, స్తోత్రములలో లీనమై ఉన్నవి. పర్వతాలు అతని స్మరణలో లీనమై ఉన్నవి. నదులు అతని స్మరణలో లీనమై ఉన్నవి. వృక్షములు అతని స్మరణలో లీనమై ఉన్నవి. ఎందరో సత్పుర్షులు అతనిని స్మరించుటలో లీనమై ఉన్నారు. మరల ఏ వ్యక్తి తమ హృదయము మరియు నోటితో అతనిని స్మరించుటలో లీనము కాకుండా, దేవుని ముందు విధేయతతో కూడిన భక్తిని ప్రదర్శించడో అతడిని రకరకాల బంధనాలు, శిక్షలతో దేవుని విధి ధర్మము విధేయత పూరిత భక్తిని ప్రదర్శిస్తాయి. దేవుని గ్రంథములో అవి చాలా ఉన్నత స్థాయిలో విధేయతను ప్రదర్శిస్తున్నాయని దైవదూతలను గూర్చి కొనియాడినట్లుగా భూమండలంపై గల అణువణువును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ కొనియాడుతుంది. ప్రతి వస్తువు అతని పట్ల విధేయతను చూపుతుంది. అతని అనుమతి లేనిదే ఒక్క ఆకు కూడ రాలిపడదు. అతని ప్రీతి లేనిదే ఏ ఔషదము స్వస్థతను చేకూర్చదు. ఏ పోషకాలు శక్తిని సమకూర్చలేవు. ప్రతి ఒక్క వస్తువు అత్యున్నత స్థాయి భక్తి, శ్రద్ధలతో దేవుని ఆస్థానములో మోకరిల్లుతున్నాయి. అతని పట్ల పూర్తి విధేయతను ప్రదర్శించుటలో లీనమై ఉన్నాయి. పర్వతాలు, నదులు, భూమండలపు అణువణువు, సముద్రపు ప్రతి నీటి బొట్టు, వృక్షాలు, మొక్కల ప్రతి ఆకు, వాటి ఒక్కొక్క కాండము, మానవులు, జంతువులకు చెందిన అన్ని రకాలు దేవున్ని గుర్తిస్తాయి, అతని పట్ల పూర్తి విధేయతను ప్రదర్శిస్తాయి. అతని పవిత్రతను, స్తోత్రములను స్మరించుటలో లీనమై ఉంటాయి. అందుకే అల్లాహ్ తాలా యుసబ్బిహు లిల్లాహి మా ఫిస్సమావాతి వల్ అర్‌జి. (జుమఅ: 2) అని తెలుపడం జరిగింది. అనగా ఏ విధముగానైతే ఆకాశంలో గల ప్రతీది దేవున్ని స్తోత్రించుచు అతని పవిత్రతను కొనియాడుతుంటాయో అదే విధముగా భూమండంలోని ప్రతి వస్తువు అతనిని స్తోత్రించుచు అతని పవిత్రతను కొనియాడుతుంటాయి. అలాంటిది భూమండలంపై దేవుని స్తోత్రము మరియు పవిత్రత కొనియాడబడదా? ఇలాంటి పదాలు ఏ దైవజనుడి నోటి వెంట వెలువడవు. ఒక విధముగా చెప్పదలచినచో భూమండలంపై గల సకల చరాచర ప్రాణులలో కొన్ని ధర్మశాస్త్రపు ఆదేశాలకు లోబడి విధేయతను ప్రదర్శిస్తుండగా మరి కొన్ని దేవుని విధి ధర్మపు ఆదేశాలకు లోబడి ఉన్నవి. మరి కొన్ని ఈ రెండింటికి లోబడి విధేయతను ప్రదర్శించుటలో నిమగ్నమై ఉన్నవి. మేఘాలైనను, గాలులైనను, నిప్పు అయినను, నేలైనను అన్నియు దేవుని పట్ల విధేయతను ప్రదర్శించుటలో, పవిత్రతను కొనియాడుటలో మునిగిపోయాయి. ఒకవేళ ఏ మానవుడైన దైవ ధర్మశాస్త్రపు ఆదేశాలను ధిక్కరించుచున్నచో అతడు దేవుని విధి ధర్మపు ఆదేశాలకు కట్టుబడియే ఉండును. ఈ రెండు అధికారాల నుండి ఎవరు కూడ బయట లేరు. ప్రతి ఒక్కరి తల ఏదేని ఆకాశాధికారపు బంధనములో బంధింపబడి ఉన్నది. కాని మానవుని హృదయ సంస్కరణ మరియు అలజడుల కారణముగా నిర్లక్ష్యం, దైవస్మరణ ఒకదాని తరువాత మరొకటి ఈ భూమండలంపై తమ ఆధిపత్యంను ప్రదర్శిస్తుంటాయి. కాని వివేక, విలక్షణుడైన దైవ అనుమతి లేనిదే ఈ సహాయ సహకారములు స్వయంగా చేకూరలేవు. భూమండలంలో ఈ విధముగా జరగాలని దైవం కోరినచో ఆ విధముగానే జరుగును. కావున మార్గదర్శకం, భ్రష్టత్వ కాలాలు కూడ రాత్రింభవళ్ళ వలే దేవుని ఆదేశం, అనుమతులకు అనుగుణముగా కొనసాగుతుంటాయి. అంతేగాని స్వయముగా కాదు. ప్రతి ఒక్కటి అతని ఆహ్వానాన్ని ఆలకిస్తూ, అతని పవిత్రతను కొనియాడినప్పటికి భూమండలంపై దేవుని పవిత్రత లేదని ఇంజీల్ పేర్కొంటున్నది. అందుకు కారణం ఆ ఇంజీల్‌లో పేర్కొనబడినటు వంటి ఆ దుఆ తదుపరి వాక్యములే. ఆ వాక్యములేమనగా ఇప్పటి వరకు ఈ భువిపై దేవుని రాజ్యం స్థాపించబడలేదు. రాజ్యం స్థాపించబడ నందున, ఇతర కారణాల వలన ఆకాశంపై దేవుని ఆకాంక్ష నెరవేరినట్లు భూమండలంపై నెరవేరజాలదు. కాని ఖుర్‌ఆన్ బోధనలు ఇందుకు పూర్తి భిన్నముగా గలవు. అది ఎంతో స్పష్టముగా ఇట్లు ప్రకటణ చేస్తుంది. ఏ దొంగ, హంతకుడు, వ్యభిచారుడు, అవిశ్వాసుడు, మోసగాడు, దుర్మార్గుడు, పాపపు పనులు చేయువారందరికి ఆకాశము నుండి స్వయం ప్రతిపత్తి అనుగ్రహించనిదే ఈ భూమండలంలో వారు ఏ పనిని చేయలేరు. అలాంటప్పుడు ఆకాశాధికారం భూమండలంపై లేదని ఎలా చెప్పగలము. దేవుని ఆదేశాలు కొనసాగకుండా ఈ భూమండలంపై ఏదేని ఇతర అధికారములు ఉన్నాయా?. అల్లాహ్ పవిత్రుడు. అలాంటిది ఏమిలేదు. అల్లాహ్ తాలా స్వయముగా ఆకాశంపై దేవదూతల కొరకు వేరొక వ్యవస్థను నిర్ణయించాడు. మానవుల కొరకు భూమండలంపై మరొక వ్యవస్థను ఏర్పాటు చేశాడు. అల్లాహ్ తాలా తన ఆకాశాధికారంలో దేవదూతలకు ఎలాంటి స్వయం ప్రతిపత్తిని కల్పించలేదు. వారి స్వభావంలోనే విధేయత లక్షణాన్ని చేకూర్చాడు. వారు వ్యతిరేకించలేరు. మరుపు, బలహీనతలు వారిపై ఏ మాత్రం ప్రభావాన్ని చూపవు. కాని మానవుని స్వభావానికి మాత్రం స్వీకరించు, తిరస్కరించు గుణాన్ని ఆపాదించాడు. కాని ఈ స్వయం ప్రతిపత్తి పైనుండి కల్పించబడినందున దుష్టమానవుని స్థిరత్వం వలన భూమండలం నుండి దేవుని రాజ్యం కనుమరుగైనదని చెప్పలేము. పైగా దేవుని రాజ్యం అన్ని రూపాలలో నెలకొంటుంది. కాని ధర్మబద్ధతలు మాత్రం కేవలం రెండే. ఒకటి ఆకాశ దేవదూతల కొరకు విధి ధర్మం. వారు ఎన్నడు చెడు తలపెట్టరు. మరొకటి భూమండలంపై గల మానవుని కొరకు దేవుని విధి ధర్మం. పైగా వారికి చెడు తలపెట్టు అవకాశమును కల్పించడం జరిగింది. కాని దేవున్ని శక్తిని ప్రసాదించమని కోరినప్పుడు అనగా క్షమాపణలు వేడుకోగా, పరిశుద్ధాత్మ సహాయ సహకారాలతో బలహీనతలు దూరమవుతాయి. ఫలితముగా దేవుని ప్రవక్తలు, సందేశహరులు కాపాడబడినట్లుగా చెడు తలపెట్టు తత్వం నుండి వారు కాపాడబడుదురు. ఒకవేళ పాపాత్ములు క్షమాపణలు కోరుకున్నచో వారికి దక్కే ప్రయోజనం వారి పాపాల ప్రతిఫలాల నుండి అనగా శిక్షల నుండి వారు రక్షించబడుదురు. ఎందుకనగా వెలుగు రావడంతో అంధాకారం దూరమవుతుంది. అదే విధముగా దేవున్ని క్షమాపణలు యాచించని అనగా శక్తిని వేడుకోని పాపాత్ములు, వారి పాపాలకు శిక్షలను అనుభవించెదరు. చూడండి. నేడు ప్లేగు వ్యాధి కూడ శిక్ష రూపంలో భూమిపై అవతరించినది. దేవుని పట్ల దుష్టత్వం ప్రదర్శించువారు దానితో నాశనమగుదురు. అలాంటప్పుడు దేవున్ని రాజ్యం భువిపై లేదని ఎందుకు ప్రకటిస్తారు. భువిపై దేవుని రాజ్యమున్నచో (9వ పేజిలో చదువుము).

# జుమా ప్రసంగము

హ్రజత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ కూడ బద్రి అనుచరులే. వీరి తండ్రి గారు పేరు అబి వఖాస్ మాలిక్ బిన్ ఉహైబ్. వీరు బదర్ యుద్ధము సందర్భమున హిజ్రి 2వ సం॥ అమరులైరి. హ్రజత్ ఉమైర్ రజియల్లాహు అన్‌హు హ్రజత్ సాద్ బిన్ అబి వఖాస్ చిన్న సోదరులు. ఆరంభ ముస్లిములలో ఒకరు. వారి తల్లి పేరు హంన బిన్తె సుఫ్యాన్. వారు ఖురైష్ వర్గము బనూ జుహ్‌రకు చెందినవారు. బదర్ యుద్ధములో వారు పాల్గొనిరి. అక్కడే వారు అమరులైరి. ఆ౦హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉమైర్ మరియు హ్రజత్ అమర్ బిన్ మఆజ్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలోని బాణ నిపుణులలో హ్రజత్ ఖత్బ పరిగణించ బడేవారు. వారు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో ఎంతో ధైర్య సహసాలతో పోరాడిరి. ఆ రోజు వారికి 9 గాయాలైనాయి. మక్కా విజయం సందర్భమున బనూ సల్మా పతాకం వారి చేతిలోనే ఉండెను. బదర్ యుద్ధములో హ్రజత్ ఖత్బ నిలకడ ఎట్లుండెననగా వారు రెండు వరుసల మధ్య ఒక రాయిని పెట్టి ఇట్లనిరి. ఈ రాయి పరుగెత్తనంత వరకు నేను పరుగెత్తను. అనగా నా ప్రాణము పోయినా సరే నేను మైదానము వీడనని షరతు విధించుకొనిరి.

హుదేబియా యుద్దము నుండి తిరిగి వచ్చిన తరువాత ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల గల రాజులకు ప్రచార లేఖలు వ్రాసి పంపిరి. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు ప్రసంగం చేయుటకై మిద్దేపై నిలుచున్నారు. సోత్రములు, సంకీర్తనల తరువాత ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రసంగించిరి. మీలో నుండి కొందరిని నేను ఇతర దేశాల రాజుల వైపు పంపు దలుచుకున్నాను. అరబేతరుల రాజుల వైపు పంపుచున్నాను. బనీ ఇస్రాయీల్ ఈసాతో విభేదించినట్లుగా మీరు నాతో విభేదించకండి. అందుకు కాందిశీకులు (ముహాజిర్లు) ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మేము మీతో ఏ విధముగాను విభేదించము. మీరు మమ్ము పంపగలరని విన్నవించుకొనిరి.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి హారిస్ బిన్ అబి షమర్ వైపునకు వ్రాయునది. మార్గదర్శనమును అనుసరించు వారికి, అల్లాహ్ ను విశ్వసించి, అతనిని అంగీకరించు వారికి శుభములు. నిస్సందేహముగా నేను ఏకేశ్వరుడైనా, అతనికి మరేవరు సాటిలేనట్టి అల్లాహ్ వైపు ఆహ్వానించుచున్నాను. అప్పుడే మీ రాజ్యం సుస్థిరముగా ఉండును.

మరో అనుచరులు అబూ అబస్ బిన్ జబర్ గలరు. వారి తండ్రి పేరు జబర్ బిన్ అమర్. వీరు హిజ్రి 34వ సం॥ 70 సం॥ల వయసులో మృతి చెందిరి. అబ్దుర్రాహ్మాన్ వీరి అసలు పేరు, కాని అబూ అబస్ అనే బిరుదు గలదు. వీరు అన్సార్‌ల వర్గము బనూ హారిస్‌నకు చెందినవారు. ఇస్లాం కంటే పూర్వము మూర్ఖత్వ కాలములో వీరి పేరు అబ్దుల్ ఉజ్జా కాగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దానిని మార్చి ఆబ్దుర్రహ్మాన్ అని సూచించిరి. బదర్ యుద్ధముతో పాటు వీరు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొనిరి.

నమాజ్ తరువాత నేను పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివిస్తాను. మొదటి జనాజ గౌ॥ మౌలానా అబ్దుల్ అజీజ్ తాదిఖ్ మురబ్బి సిల్సిల మంగ్లాదేశ్ గారిది. 26 జులై 2018వ తేదీన వారు మృతి చెందిరి. اناللهوانااليهراجعون۔ నాలుగవ తరగతి చదువుచుండగా వీరు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల సహవాసములో వారు శిక్షణ పొందిరి.

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 31 ఆగష్టు 2018 ( 31 జహూర్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హ్రజత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ కూడ బద్రి అనుచరులే. వీరి తండ్రి గారు పేరు అబి వఖాస్ మాలిక్ బిన్ ఉహైబ్. వీరు బదర్ యుద్ధము సందర్భమున హిజ్రి 2వ సం॥ అమరులైరి. హ్రజత్ ఉమైర్ రజియల్లాహు అన్‌హు హ్రజత్ సాద్ బిన్ అబి వఖాస్ చిన్న సోదరులు. ఆరంభ ముస్లిములలో ఒకరు. వారి తల్లి పేరు హంన బిన్తె సుఫ్యాన్. వారు ఖురైష్ వర్గము బనూ జుహ్‌రకు చెందినవారు. బదర్ యుద్ధములో వారు పాల్గొనిరి. అక్కడే వారు అమరులైరి. ఆ౦హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉమైర్ మరియు హ్రజత్ అమర్ బిన్ మఆజ్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. ( అల్ ఇస్తియాబ్ సంపుటి 3, పూట 294, ఉమైర్ బిన్ అబి వఖాస్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) (అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 79 ఉమైర్ బిన్ అబి వఖాస్ ప్రచురణ దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)కొందరి దృష్టిలో హ్రజత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ మరియు హ్రజత్ ఖబీబ్ బిన్ అద్ది మధ్యలో సోదరభావం ఏర్పర్చబడినట్లు గలదు. (అయివానుల్ అసర్ సంపుటి 1 పుట 232, బాబ్ జికరుల్ మవాఖాత్, ప్రచురణ దారుల్ కలమ్ బెహ్‌రూత్)

వీరి అమరత్వంను మరియు వీరు బదర్ యుద్దంలో పాల్గొను విషయమును గూర్చి తెల్పుచు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాయబడెను. మదీనా నుండి కొంత దూరము ప్రయాణించిన తరువాత విడిది ఏర్పాటు చేయాలని ఆ౦హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. వారు అక్కడ సైన్యమును పరిశీలించిరి. ఆ౦హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తోడుగా రావాలనే ఆసక్తితో వచ్చిన చిన్న పిల్లలను అక్కడి నుండి తిరిగి పంపబడెను. సాద్ బిన్ అబి వఖాస్ చిన్న సోదరుడు ఉమైర్ కూడ చిన్న వయస్కులే అయినందున పిల్లలను తిరిగి పంపబడుచున్న ఆదేశము వినగానే వారు సైన్యములో దాక్కొనిరి. కాని తుదకు వారి వంతు వచ్చినప్పుడు తిరిగి పోవాలని ఆ౦హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఈ ఆదేశమును విని ఉమైర్ రోధించడం మొదలు పెట్టిరి. వారి అత్యుత్సాహమును చూచి ఆ౦హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో పాల్గొనుటకు వారికి అనుమతినిచ్చిరి. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 353)

చరిత్ర పుటలలో మరియు పుస్తకాలలో వారిని గూర్చి ఈ విధముగా లిఖించబడింది. ఉమర్ బిన్ సఅద్ తన తండ్రితో ఈ విధముగా ఉల్లేఖించెను. ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌వైపు వెళుటకు ముందు పరిశీలన చేయక ముందునుండే నా సోదరుడు ఉమైర్ బిన్ అబి వఖాస్ అక్కడ ఇక్కడ దాచుకోవడంను నేను చూశాను. వారి ఈ చర్చలను చూసి ఓ సోదరుడా! నీకు ఏమైనదని ప్రశ్నించితిని?. అందుకు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూచెదరని నీవు బాలుడివి కావున తిరిగి వెళ్ళిపొమ్ము అని ఆదేశించెదరని భీతిల్లుచున్నానని

తెల్పిరి. బహుశా అల్లాహ్ తాలా నాకు అమరత్వం ప్రసాదించుననే లక్ష్యముతో నేను యుద్ధానికి వెళ్ళుచున్నాను. ఆ తరువాత వీరిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు తీసుక రాబడినప్పుడు వీరిని చిన్న బాలుడని భావించి తిరిగి వెళ్ళిపొమ్మని ఆదేశించిరి.అందుకు ఉమైర్ ఏడ్వసాగెను. అది చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని యుద్ధంలో పాల్గొనకుటకు అనుమతినిచ్చిరి.
(అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 79 ఉమైర్ బిన్ అబి వఖాస్ ప్రచురణ దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996) వారి ఖడ్గము పెద్దగుండెను. ఒక కథనములో ఇట్లు గలదు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్ర హస్తముతో వారి ఖడ్గమును సరిదిద్దిరి. ( అల్ అసాబా ఫిత్తమీజి స్సహాబా, సంపుటి 4, పుట 603ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్. 2005) హజ్రత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ బదర్ యుద్ధములో 16 సంవత్సరముల వయసులో అమరులైరి. (అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 79 ఉమైర్ బిన్ అబి వఖాస్ ప్రచురణ దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996)16 సంవత్సరాల వయస్సులో కూడ వారు పొట్టిగా ఉండేవారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిల్లలకు యుద్ధంలో పాల్గొనుటకు అనుమతినిచ్చేవారు.

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరులు హజ్రత్ ఖత్బ బిన్ ఆమిర్. వీరు అన్సారి అనుచులు. ఆమిర్ హుదైదహ్ కుమారులు. వీరు హజ్రత్ ఉస్మాన్ రజి. హయాంలో మృతి చెందిరి. వారి తల్లి పేరు జైనబ్ బిన్తె అమర్. వారి భార్య పేరు హజ్రత్ ఉమ్మె అమర్. వారితో ఒక కుమార్తె హజ్రత్ ఉమ్మె జమీల్ కలిగిరి. ప్రథమ, ద్వితీయ బైఅత్ రెండింటిలో వారు పాల్గొనిరి. మక్కాలో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన ఆరుగురు అన్సార్ అనుచరులలో ఒకరు. వీరికంటే ముందు ఏ అన్సారి కూడ ఇస్లాంలో చేరలేదు. (అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 294 ఖత్బా బిన్ ఆమిర్, ప్రచురణ దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996)

వీరు ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా వ్రాయబడెను. 11నబ్వీలోని రజబ్ మాసంలో మక్కాలో యస్రబ్ వారితో అనగా మదీనా వారితో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలిసిరి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పుట్టుపుర్వోత్తారాలను అడిగా తెలుసుకోగా వారు ఖజ్రుజ్ వర్గమునకు చెందిన వారని మదీనా నుండి వచ్చారని తెలుసుకున్నారు. వారితో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ప్రేమగా కొన్ని నిమిషాలు నేను మీతో సంభాషించ వచ్చునా అని అడిగారు. అందుకు వారు మీరు ఏమి చెప్పాలనుకున్నారో చెప్పండి అని సమాధానమిచ్చారి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని వారికి ఇస్లాం సందేశమునిస్తూ కొన్ని ఖుర్‌ఆన్ సూక్తులను చదివి వినిపించిరి. ఆ తరువాత తమ అవతరణను గూర్చి వివరించిరి. అందుకు వారు ఒకరు మరొకరి ముఖములను చూసుకొని ఇట్లనుకొనిరి. ఇదే అద్భుతమైన సమయం. యూదులకు తెలిసినచో మనకన్న ముందే వారు స్వీకరించవచ్చును. అని ఆలోచించుకొని అందరు ఇస్లాంను స్వీకరించిరి. వీరు ఆరుగురు వ్యక్తులు, వీరి పేర్లు ఇలా గలవు. అబూ ఉమామ అస్అద్ బిన్ జురార, బనూ నజ్జార్ వర్గమునకు చెందినవారు, అందరికన్న ముందుగా సమర్థించిరి. ఔఫ్ బిన్ హారిస్ , వీరు కూడ బనూ నజ్జార్ వర్గమునకు చెందినవారు. ఈ వర్గీయులు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాత గారు అబ్దుల్ ముత్తలిబ్ అమ్మమ్మ తెగకు చెందినవారు. రఫిఅ బిన్ మాలిక్, వీరు బనూ జరీఖ్ తెగకు చెందినవారు. అప్పటి వరకు అవతరించిన ఖుర్‌ఆన్‌ను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి బహుకరించిరి. ఖత్బ బిన్ ఆమిర్, వీరు బని సల్మా తెగకు చెందినవారు. ఉఖ్బా బిన్ ఆమిర్, వీరు బని హర్రామ్ తెగకు చెందినవారు. మరియు జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ర ఆయిబ్, వీరు బనీ ఉబైదా తెగకు చెందినవారు. ఆ తరువాత వీరు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి సెలువు తీసుకొనిరి. వారు వెళ్ళుచున్నప్పుడు ఇలా తెల్పిరి. వర్గపోరు మమ్ములను చాలా బలహీనులను చేసింది. మాలోని చాలా మందికి చాలా బేధాభిప్రాయాలు గలవు. మేము మదీనాకు చేరుకొని మా సోదరులకు ఇస్లాం సందేశమును అందించెదము. అల్లాహ్ తాలా మీ (సల్లల్లాహు అలైహి వసల్లం ) వలన మాలో తిరిగి ఐక్యతను ఏర్పర్చుననుటలో ఆశ్చర్యం లేదు. ఫలితముగా మేము అన్ని విధాలుగా మీకు సహకరించవచ్చును. ఆ విధముగా వారు వెళ్ళిపోయారు, ఆ తరువాత మదీనాలో ఇస్లాంను గూర్చిన చర్చ జరిగినది. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ ఎం.ఏ పుట 221-222) ఇస్లాం వచ్చి మాలో విభేదాలు సృష్టించిందని కొందరు ఆరోపణలు చేస్తుంటారు. కాని ఇక్కడ మాత్రం వారు ఇస్లాం వలన వారి విభేదాలు అంతరించి ఐక్యతకు దారి తీస్తుందని ఇక్కడ వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చివరికి అలానే జరిగినది. పరస్పరం శత్రువులుగా ఖడ్గాలు దూసుకునేవారు సోదరులుగా మారిపోయారు. గత జుమాలో కూడ నేను ఒక సంఘటనను ప్రస్తావించాను. పరస్పరం ఐక్యముగా ఉండడం శత్రువులు జీర్ణించుకోలేక పోయారు. అందుకే వారు తగాద సృష్టించుకు ప్రయత్నించారు. కాని వారికి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నచ్చజెప్పడంతో, వారి (స) పరిశుద్ధ శక్తి వలన మరల సోదరభావపు వాతరణం నెలకొన్నది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలోని బాణ నిపుణులలో హజ్రత్ ఖత్బ పరిగణించ బడేవారు. వారు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో ఎంతో ధైర్య సహసాలతో పోరాడిరి. ఆ రోజు వారికి 9 గాయాలైనాయి. మక్కా విజయం సందర్భమున బనూ సల్మా పతాకం వారి చేతిలోనే ఉండెను. బదర్ యుద్ధములో హజ్రత్ ఖత్బ నిలకడ ఎట్లుండెననగా వారు రెండు వరుసల మధ్య ఒక రాయిని పెట్టి ఇట్లనిరి. ఈ రాయి పరుగెత్తనంత వరకు నేను పరుగెత్తను. అనగా నా ప్రాణము పోయినా సరే నేను మైదానము వీడనని షరతు విధించుకొనిరి.

వారి సోదరుడు యజీద్ బిన్ ఆమిర్ వుండిరి. 70 అన్సారులతో కలిసి ఉఖ్బా బైఅత్‌లో పాల్గొనిరి. హజ్రత్ యజీద్ బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొనిరి. మరియు వారి సంతానం మదీనా మరియు బగ్దాద్‌లో గలదు. (అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 79 ఖత్బా బిన్ అబి ఆమిర్ వ అఖుహూ యజీద్ బిన్ ఆమిర్ , ప్రచురణ దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996) అబూహాతిమ్ ఇట్లనిరి. హజ్రత్ ఖత్బ బిన్ ఆమిర్ హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. కాని ఇబ్నె హయ్యాన్ కథనము ప్రకారము వారు హజ్రత్ ఉస్మాన్ ఖిలాపత్ కాలములో మృతి చెందిరి. (అల్ అసబా ఫిత్తమీజి, అస్సహాబ, సంపుటి 5, పుట 338, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).

ప్రస్తావించబడుచున్న మూడవ అనుచరులు హజ్రత్ షుజా బిన్ వహబ్, వహబ్ బిన్ రబీఅ కుమారులు. వీరు యమామ యుద్ధములో మరణించిరి. వారిని షుజా బిన్ అబీ వహబ్ అని కూడ అంటారు. వారి వంశము బనూ అబ్దె శంష్‌నకు మిత్రపక్షముగా వుండెను. వారు పొడుగ్గా, బక్క శరీరము, ఒత్తైన వెంట్రుకలు కలిగి వుండేవారు. ఆరంభములోనే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన గొప్ప అనుచరులలో హజ్రత్ షుజా పరిగనింపబడుతారు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఆరు సంవత్సరాల తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంజ్ఞ మేరకు ఎబిసీనియా వలసదారుల ద్వితీయ బృందములో చేరి ఎబిసీనియా వెళ్ళిపోయిరి. కొంత కాలము తరువాత మక్కా నివాసులు ఇస్లాంలో చేరినారనే అపోహ విని హజ్రత్ సుజా ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిరి. అనంతరం కొంత కాలము తరువాత అనుచరులు మదీనా వలసపోవాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతినిచ్చిరి. కనుక వారు కూడ తమ సోదరుడు ఉఖ్బ బిన్ వహబ్‌తో కలిసి మక్కా నగరమునకు వీడ్కోలు పలికి మదీనా వెళ్ళిపోయిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఔస్ బిన్ ఖౌలా ను హజ్రత్ షుజా బిన్‌కు ధార్మిక సోదరునిగా చేసిరి. సోదర బాంధవ్యమును ఏర్పర్చినప్పుడు హజ్రత్ షుజాకు సోదరుడిని చేసెను. హజ్రత్ షుజా బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో

కలిసి పాల్గొనిరి. 40 సం॥ల కంటే ఎక్కువ వయసు పొంది యమామ యుద్ధములో అమరులైరి. (అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 51, షుజా బిన్ వహబ్ ప్రచురణ దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996), (అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 370, షుజా బిన్ వహబ్ ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్).

హుదేబియా యుద్ధము నుండి తిరిగి వచ్చిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల గల రాజులకు ప్రచార లేఖలు వ్రాసి పంపిరి. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు ప్రసంగం చేయుటకై మిద్దేపై నిలుచున్నారు. సోత్రములు, సంకీర్తనల తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రసంగించిరి. మీలో నుండి కొందరిని నేను ఇతర దేశాల రాజుల వైపు పంపు దలుచుకున్నాను. అరబేతరుల రాజుల వైపు పంపుచున్నాను. బనీ ఇస్రాయీల్ ఈసాతో విభేదించినట్లుగా మీరు నాతో విభేదించకండి. అందుకు కాందిశీకులు (ముహాజిర్లు) ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మేము మీతో ఏ విధముగాను విభేదించము. మీరు మమ్ము పంపగలరని విన్నవించుకొనిరి. (సీరత్ ఇబ్నే కసీర్, పుట 421, బాబ్ జికర్ బఅస ఇలా కిస్రల్ మలకుల్ ఫరస్, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్ 2005) కావున ఈ క్రమంలో ఏ ఏ అనుచరునికి ఈ బాధ్యతను అప్పగించబడినదో వారిలో హజ్రత్ షజఅ బిన్ వహబ్ కూడ ఉన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ షజఅ బిన్ వహబ్ ను నేటి డెన్మార్క్‌కు సమీపంలో గల ఘోతా సామ్రాజ్యానికిరాజైన హారిస్ బిన్ అబి షమర్ ఘష్షాని వైపు రాయభారిగా పంపినారు. కొందరి దృష్టిలో ఆ రాజు పేరు ముంజిర్ బిన్ హారిస్ బిన్ అబి షమర్ ఘస్సాని . మొత్తానికి వారు (స) పంపిన ప్రచార లేఖ యొక్క పదాలు ఈ విధముగా గలవు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి హారిస్ బిన్ అబి షమర్ వైపునకు వ్రాయునది. మార్గదర్శనమును అనుసరించు వారికి, అల్లాహ్ ను విశ్వసించి, అతనిని అంగీకరించు వారికి శుభములు. నిస్సందేహముగా నేను ఏకేశ్వరుడైనా, అతనికి మరేవరు సాటిలేనట్టి అల్లాహ్ వైపు ఆహ్వానించుచున్నాను. అప్పుడే మీ రాజ్యం సుస్థిరముగా ఉండును.

హజ్రత్ షజఅ ఇట్లనిరి. నేను ఆ లేఖను తీసుకొని బయలుదేరాను. హారిస్ బిన్ అబి షమర్ యొక్క రాజ దర్బార్ ద్వారం వద్దకు చేరుకున్నాను. అక్కడే రెండు మూడు రోజులు గడిచినాయి కాని రాజు వరకు సందేశం చేరుకోలేదు. చివరికి నేను అక్కడి కపాలధారుల నాయకుడితో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దూత మీ రాజు వద్దకు వచ్చానని చెప్పాను. అందుకు ఆ నాయకుడు ఈ రాజు ఫలాన రోజు బయటకు వచ్చును అప్పుడే మీరు కలువవచ్చును అంత వరకు అనుమతిలేదని తెలిపెను. మరల షజఅ ఇట్లనిరి. ఆ వ్యక్తి మరల ఆ నాయకుడే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) ప్రకటనను గూర్చి ప్రశ్నించెను. అందుకు నేను వివరణాత్మకముగా సమాధానమిచ్చితిని. అందుకు అతని హృదయం ప్రభావితమై అధికముగా రోధించసాగెను. అనగా ఆ ప్రాంతపు చక్రవర్తి లేదా గవర్నర్ లేదా భూస్వామి యొక్క సెక్యూరిటి నాయకుడు. మరల అతడు ఇట్లనెను. నేను ఇంజీల్‌లో చదివాను. రాబోవు ప్రవక్త గూర్చి ఈ సంకేతములు గుర్తులే అందులో కూడ ఉన్నాయి. వారు సిరియా ప్రాంతములో అవతరించునని మేము భావించాము. కాని వారు యమన్ ప్రాంతములో అవతరించారని ఇప్పుడే నాకు తెలిసింది. మొత్తానికి నేను వారిని విశ్వసించెదను. ఆ సెక్యూరిటి నాయకుడు నేను విశ్వసించెదను, వారిని బలపర్చేదనని ప్రకటించెను. హారిస్ బిన్ అబి షమర్ నన్ను హత్యచేయునని నాకు ఆందోళన కలుగుతుంది. ఈ ప్రాంతాధికారి తనను హతమార్చునని అతడు భావించెను. మరల షజఅ (రజి) ఇట్లనిరి. ఆ తరువాత నుండి ఆ సెక్యూరిటి నాయకుడు నన్ను చాలా గౌరవించేవాడు. ఎంతో శ్రేష్టముగా నాకు ఆతిథ్య మర్యాదలు చేసేవాడు. అతడు నాకు హారిస్‌ను గూర్చి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేవాడు. అతనిని గూర్చి నిరాశను వ్యక్తపర్చువాడు. హారిస్ బిన్ అబి షమర్ వాస్తవానికి ఈజిప్ట్ రాజుకు భయపడుతుంటాడు. ఎందుకనగా అతని సమాంత రాజుగానే ఇతడు పని చేయుచున్నాడు. చివరికి ఒక రోజు హారిస్ బయటకు వచ్చి దర్బార్‌లో ఆసీనుడయ్యేను. అతని తలపై కిరీటం గలదు. ఆ తరువాత నేను ప్రవేశించుటకు అనుమతినిచ్చిరి. నేను అతని ముందు చేరుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను వారికి అందించితిని. అతడు ఆ లేఖను చదివి, ఆగ్రహంతో దానిని విసిరి గొట్టెను. ఆగ్రహంతో ఇలా అరిచెను. నా నుండి నా రాజ్యాని ఆక్రమించుకొనువారు ఎవరున్నారు?. అతడు యమన్‌లో ఉన్నా సరే నేను అతనిపై దాడి చేయుటకు ముందుగా వచ్చెదను. అతనిని శిక్షించుటకు నేను వెంటనే అక్కడికి చేరుకుంటాను. ప్రజలు త్వరగా సైన్యాన్ని సిద్దము చేయండి. ఆ రాజు తన అధికారులకు సిద్దముగా ఉండమని ఆదేశించెను. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్దము చేయుటకు బయలుదేరుటకు సిద్దముగా ఉండెను. ఒకవేళ తన చర్యల నుండి బయటకు రానిచో తన రాజ్యన్ని ఆక్రమించెదనని తెలుపెను. మొత్తానికి మరల ఇట్లు తెల్పిరి. ఆ తరువాత హారిస్ బిన్ అబిషమర్ రాత్రి వేళ వరకు అక్కడే ఉండెను. ప్రజలు వారి ముందు ప్రవేశపెట్టబడుచుండిరి. ఆ తరువాత గుర్రపు స్వారి చేయు సైనికులను సిద్దం చేయుమని ఆదేశించెను. ఆ తరువాత నాతో ఇట్లనెను. మీ నాయకుడికి ఇక్కడి స్థితిగతులన్ని తెలియజేయుము. ఆ తరువాత అతడు ఈజిప్ట్ మరియు రోమ్ రాజ్యాల చక్రవర్తులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను గూర్చి వివరిస్తూ లేఖ వ్రాసెను. ఇలా ఒక వ్యక్తిని తన ప్రచారం కొరకు నా వద్దకు పంపనని ఒక రాయభారి నిచ్చి పంపెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఒక లేఖను హజ్రత్ వహియ కల్బి ద్వార పంపగా వారికి చేరుకున్న సమయంలో హరీస్ బిన్ అబి షమర్ యొక్క లేఖ ఈజిప్ట్ రాజు వద్దకు చేరినది. అందుకు ఆ ఈజిప్ట్ రాజు హరిస్ బిన్ అబి షమర్‌కు ఆ ప్రవక్తపై దాడి చేయవలసిన అవసరం లేదు. ఈ విషయంలో ఆందోళన చెందకు అని సమాధాన లేఖను వ్రాసి పంపెను. మొత్తానికి ఈ సమాధాన లేఖ హారిస్ బిన్ అబి షమర్‌కు ఈజిప్ట్ రాజు నుండి చేరగానే వెంటనే అప్పటి వరకు అక్కడే ఉన్నటువంటి హజ్రత్ షజఅ (రజి)ను పిలిపించి నీవు ఎప్పుడు తిరిగి వెళ్ళుచున్నావు? అని ప్రశ్నించెను. అందుకు వారు రేపు అని సమాధానమిచ్చిరి. వెంటనే ఆ రాజు వారికి 100 కాసుల బంగారాన్ని ఇవ్వమని ఆదేశించెను. ఆ తరువాత ఆ సెక్యూరుటి నాయకుడు వచ్చి మరి కొంత ధనమును, దుస్తువులను అప్పగించి ఇట్లు వేడుకొనెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నా సలాంలు తెలుపగలరు. అంతేగాకా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు ధర్మమును అనుసరించుచున్నాని కూడ తెలుపమని వేడుకొనెను. ఆ తరువాత హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్న తరువాత నేను హారీస్‌ను గూర్చి పూర్తి వివరణగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపినాను. హుజూర్ (స) పూర్తి విషయాలను ఆలకించి వారు వారు నశించిరని తెల్పిరి. అనగా వారి రాజ్యం అంతమైనదని సమాధానమిచ్చిరి.అప్పుడునేను వారి సేవకుడి సలాంను తెలిపితిని. ఆ తరువాత వారు చెప్పిన విషయాలన్నింటిని హుజూర్ (స)కు తెలుపడమైనది. అందుకు హుజూర్ (స) అతడు చెప్పినదంతయు సత్యమేనని తెలిపిరి. సీరతుల్ హల్బియాలో ఈ విషయమంతయు వివరణాత్మకంగా గలదు. (సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 357-358).

హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ (రజి) చరిత్ర పుస్తకాల నుండి కూర్పుచేసి ప్రస్తావించిన విషయాలు ఇవి. ఇందులో కొన్ని విషయాలు అధికముగా గలవు. అవి ఇలా గలవు. వారు ఇట్లు వ్రాసిరి. 5వ ప్రచార లేఖ ఘస్సాన్ రాజ్యపు అధికారి హారిస్ బిన్ అబి షమర్ పేరున వ్రాయడం జరిగినది. ఘస్సాన్ రాజ్యం అరబ్‌కు ఉత్తరం వైపు అరబ్‌ను అంటిపెట్టుకొని ఉన్నది. ఆ రాజ్యపు రాజు ఈజిప్ట్ చక్రవర్తి ఆధినంలో ఉండేవాడు. హజ్రత్ షజఅ బిన్ వహబ్ అక్కడి చేరుకోగానే ఆ సమయంలో హారిస్ ఈజిప్ట్ చక్రవర్తి విజయోత్సవ సన్నాహాలు సిద్దం చేయుచుండిరి. హారిస్‌ను కలువడానికి ముందు షజఅ బిన్ వహాబ్ అతని దర్బారు నాయకుడైన అనగా నిర్వాహకుడిని కలిసెను. అతడు చాలా మంచి మనిషి. అతడు షుజఅ నోటి వెంట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం

సందేశం ఆలకించిన వెంటనే విశ్వసించెను. ఆ తరువాత కొన్నిరోజుల తరువాత పైన ప్రస్తావించిన సంఘటనయే జరిగింది. షజఅ బిన్ వహేబ్‌ను దర్బారులోకి అనుమతించడం జరిగింది. అప్పుడు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైమి వసల్లం లేఖను వారి ముందు ప్రవేశపెట్టిరి. హారిస్ ఆ లేఖను చదువి ఆగ్రహంతో విసిరి వేసెను. కేవలం ఆగ్రహంతో విసిరి వేయడమే గాకుండా దాడి చేయుటకు సైన్యాన్ని కూడ సిద్దం చేసుకున్నాడు. ఆ సమయంలో అతడు ఈజిప్ట్ రాజుకు లేఖను పంపుచూ దాడి చేయుటకు సన్నాహాలు చేస్తున్నాని తెలిపెను. అందుకు ఆ రాజు నీవు సైనిక చర్యకు పాల్పడకుము, నీవు వచ్చి నన్ను బైఅతుల్ ముఖద్దస్ వద్ద కలుసుకొమ్మని ఆదేశాన్నిచ్చిరి. ఖైసర్ ఆ రాజును పిలిపించెను. మొత్తానికి ఆ విషయం అక్కడితోనే ఆగిపోయింది. హదీస్ మరియు చరిత్రల ద్వారా తెలియునదేమనగా ఘస్సాని తెగలు ఎప్పుడు దాడులు చేస్తారో అనే భయం మదీనాలో చాలా కాలం పాటు ప్రజలలో ఉండిపోయింది. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 828-829, ) చాలా కాలం వరకు ఈ భయం కొనసాగింది. అందుకు గల కారణం షమర్ హుజూర్ (స) కు ఆ విధముగా సమాధానమిచ్చెను.

బనూహవాజిన్‌లోని ఒక వర్గము బనూ ఆమిర్ ముస్లిములకు వ్యతిరేకంగా యుద్ధ సన్నాహాలు చేయుచున్నదని హిజ్రి 8వ సం॥ రబీవుల్ అవ్వల్ మాసములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వార్త అందెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 24 మంది సైనికులనిచ్చి హజ్రత్ షుజాను వారిని దండించుటకు పంపించిరి. అప్పుడు బనూ ఆమిర్ వ్యక్తులు మదీనా నుండి ఐదు రాత్రుల ప్రయాణ దూరంలో మక్కా-బస్రా మధ్య ఒక చోట గుడారము వేసుకొని వుండిరి. హజ్రత్ షుజా తమ తోటి సైనికులతో రాత్రి ప్రయాణము చేసి పగలు దాక్కొనేవారు. ఆ విధముగా అకస్మాత్తుగా ఒకరోజు ఉదయం వారు బనూ ఆమిర్ వద్దకు చేరుకొనిరి. అనుకోకుండా ముస్లిములను తమ తలపై చూచి బిత్తరపోయిరి. వాస్తవానికి వారు దాడికి సన్నాహాలు చేసుకొని మొత్తం సైన్యమును తీసుకొని బయలు దేరినను అన్నీ వీడి పారిపోయిరి. వారిని వెంబడించకూడదని హజ్రత్ షుజా తమ సైనికులను ఆదేశించిరి. ఆనాటి కాలపు ఆచారం మేరకు వారు వీడిన యుద్ధ సామాగ్రి ఒంటెలు, మేకలను వశపరచుకొని మదీనా తీసుకొచ్చిరి. ప్రతి ఒక్క సైనికునికి 15, 15 ఒంటెలు లభించినవంటే యుద్ధ సామాగ్రి ఎంత ఎక్కువుండెనో అంచానా వేయవచ్చును. ఇతర సామాగ్రి వేరే వుండెను. ( అత్తబుఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పుట 313, సిరియా, షుజఅ బిన్ వహ్హాబ్ ఇలా బనీ ఆమిర్, బఅస్సి ప్రచురణ దారుల్ అహయా త్తరాస్ అరబి బెహ్‌రూత్ 1996) అనగా శత్రువులు పూర్తి సన్నాహాలతో అన్ని రకాల యుద్ధ ఆయుధములతో వచ్చి యుండిరి.

ఇప్పుడు షమాస్ బిన్ ఉస్మాన్ అనుచరుల ప్రస్తావన జరుగును. వీరిని గూర్చి గత ప్రసంగంలో సంక్షిప్త ప్రస్తావన జరిగింది. వారి తండ్రి పేరు ఉస్మాన్ బిన్ షరీద్. హిజ్రి 3వ సం॥ ఉహద్ యుద్ధములో వారు మృతి చెందిరి. వారి పేరు ఉస్మాన్ కాగా షమాస్ బిరుదు. తమ బిరుదుతో వారు ప్రఖ్యాతిగాంచిరి. బనూ మఖ్జూమ్ వర్గములోని వారు. ఇస్లాం ఆరంభములోనే ఇస్లాంలో చేరిరి. (అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 393-394, షమాస్ బిన్ ఉస్మాన్ ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003) ఇబ్నే హష్షామ్ హజ్రత్ షమాస్ బిన్ ఉస్మాన్ పేరు షమాస్ పెట్టుటకు గల కారణమును తెల్పుచూ ఇలా వ్రాసిరి. షమాస్ (రజి) పేరు వాస్తవానికి ఉస్మాన్. షమాస్ అని ఎందుకు పిలువబడే వారనగా, క్రైస్తవుల ధార్మిక పండితుడు షమాస్ అనే వ్యక్తి అజ్ఞాన కాలంలో మక్కాకు వచ్చెను. అతడు క్రైస్తవ నాయకుడైనను చాలా అందముగా ఉండేవాడు. అతని అందాన్ని చూసి మక్కావారు ఆశ్చర్యపోయిరి. ఉస్మాన్‌కు మేనమామ అయినటు వంటి ఉత్బా బిన్ రబిఅ షమాస్‌కన్న ఎక్కువ అందముగా ఉన్నటు వంటి ఒక బాలుడిని నేను మీకు చూపెదనని మక్కా వాసులకు తెలిపెను. ఆ తరువాత తన మేనల్లుడైన ఉస్మాన్‌ను తీసుకవచ్చి వారికి చూపించెను. అప్పటి నుండి ప్రజలు ఉస్మాన్‌ను షమాస్ అని పిలువడం ప్రారంభించిరి. హజ్రత్ షమాస్ పేరు షమాస్ అని పిలుచుటకు మరోక కారణం గలదు. ఆదేమనగా వారి ముఖము తెలుపు ఎరుపు మిశ్రమ రంగులతో ఉండేది. మొత్తానికి వారు సూర్యుని వలే మెరిసేవారు. అందుకే అతని పుట్టు పేరుపై షమాస్ అనే పేరు ఆధిక్యతను సంతరించుకున్నది. (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 462, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001), (అల్ మమ్‌తజిమ్ ఫి తారీఖుల్ మమ్‌లూకు వల్ ఉమమ్, సంపుటి 3, పుట 187, ఆధారం, మక్తబతు షామ్‌లా).

హజ్రత్ షమాస్ బిన్ ఉస్మాన్, వారి తల్లి హజ్రత్ సఫ్యా బిన్తె రబీఅ బిన్ అబ్దె షంస్ ఎబిసీనియా వైపు రెండవ వలసలో పాల్గొనిరి. షుబా, బదర్ యుద్ధములో మరణించిన మక్కా నాయకులైన అత్బ సోదరి. ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన తరువాత వారు మదీనాకు వలస పోయిరి. హజ్రత్ షమాస్ మదీనా వలస వెళ్ళిన తరువాత హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ గృహంలో బస చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ షమాస్ బిన్ ఉస్మాన్ మరియు హజ్రత్ హంజల బిన్ అబి ఆమిర్ మధ్య సోదరభావము ఏర్పరచిరి. హజ్రత్ షమాస్ కుమారుడి పేరు అబ్దుల్లాహ్. మరియు వారి భార్య ఉమ్మే హబీబ్ బిన్త్ సఅఇద్ ఉ ండెను. వీరు ప్రారంభములో వలస వెళ్లిన మహిళలో ఒకరు. (అసదుల్ ఘాబా, సంపుటి2, పుట 394, ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003) (సీరతుస్సహాబా, సంపుటి 2, పుట 324, షమాస్ బిన్ ఉస్మాన్ ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి, ) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 130, ప్రచురణ దారుల్ అహయా త్తురాసుల్ అరబి బెహ్‌రూత్ 1996).

హజ్రత్ షమాస్ బిన్ ఉస్మాన్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అతి ధైర్యముతో యుద్ధము చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను షమాస్ బిన్ ఉస్మాన్‌ను రక్షణ కవచంగా పొందితిని. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎటు చూసిన అటు వైపు షమాస్ కనిపించేవాడు. ఉహద్ యుద్ధములో తన ఖడ్గంతో ఎదుర్కొనిరి. చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక రాయి తగలడం వలన వారు మూర్ఛపోయిరి. హజ్రత్ షమాస్ తనను తాను వారు సల్లల్లాహు అలైహి వసల్లంనకు రక్షణకవచంగా చేసుకొనిరి. తుదకు వారు తీవ్రంగా గాయపడిరి. అదే పరిస్థితిలో వారిని మదీనా తీసుకొచ్చిరి. ఇంకా వారిలో ప్రాణముండెను. వారిని హజ్రత్ ఆయిషా వద్దకు తీసుకొని రాబడెను. నా చిన్నాన కుమారున్ని నా వద్ద కాక మరొకరి వద్దకు తీసుకెళుతారా అని హజ్రత్ ఉమ్మె సల్మ అనిరి. హజ్రత్ ఉమ్మె సల్మ వద్దకే వారిని తీసుకెళ్ళాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. కనుక వారిని వారి వద్దకే తీసుకెళ్లబడెను. వారి గృహములోనే వారు మృతి చెందిరి. ఉహద్ యుద్ధములో గాయపడినందున ఇక్కడికి తీసుకవచ్చిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో హజ్రత్ షమాస్‌ను ఉహద్ వద్దకు తీసుకెళ్లి వారి దుస్తులలతోనే సమాధి చేసిరి. వారు గాయపడినందున మదీనాకు తీసుకవచ్చిన తరువాత వారు ఒక పగలు ఒక రాత్రి వరకు జీవించి ఉండిరి. ఆ మధ్య సమయంలో వారు ఏమి తినలేదు. ఏమి త్రాగలేదు. చాలా బలహీన స్థితిలో ఉండిరి. ఒకరకముగా వారు మూర్ఛపోయి ఉండిరి. హజ్రత్ షమాస్ రజియల్లాహు తఆలా అనుహు 34 సం॥ల వయసులో మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 131 ప్రచురణ దారుల్ అహయాత్తురాసుల్ అరబి బెహ్‌రూత్, 1996).

మరో అనుచరులు అబూ అబస్ బిన్ జబర్ గలరు. వారి తండ్రి పేరు జబర్ బిన్ అమర్. వీరు హిజ్రి 34వ సం॥ 70 సం॥ల వయసులో మృతి చెందిరి. అబ్దుర్రాహ్మాన్ వీరి అసలు పేరు, కాని అబూ అబస్ అనే బిరుదు గలదు. వీరు అన్సార్‌ల వర్గము బనూ హారిస్‌నకు చెందినవారు. ఇస్లాం కంటే పూర్వము మూర్ఖత్వ కాలములో వీరి పేరు అబ్దుల్ ఉజ్జా కాగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దానిని మార్చి ఆబ్దుర్రహ్మాన్ అని సూచించిరి. బదర్ యుద్ధముతో పాటు వీరు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొనిరి. కాబ్ బిన్ అష్రఫ్ యూదున్ని హత్య చేసిన అనుచరులలో వీరు కూడ వుండిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబస్ మరియు హజ్రత్ అనీస్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. 34వ హిజ్రిలో 70 సంవత్సరముల వయస్సులో మరణించారు. మక్కాలో వారికి చాలా సంతానం గలదు. హజ్రత్ ఉస్మాన్ వారి అంత్యక్రియ ప్రార్థనను చదివించిరి. జన్నతుల్ బఖీలో వీరు సమాధి చేయబడిరి. (అసదుల్ ఘాబా సంపుటి 5, పుట 204-205,

ప్రచురణ దారుల్ కుతుబ్ బెహ్రూత్ 2003). (అల్ అసాబా ఫిత్తమీజి స్సహాబా, సంపుటి 7, పుట 222, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005) ( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 238, ప్రచురణ దారుల్ అహయా తుత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996). హజ్రత్ అబూ అబస్ బిన్ జబర్ ను గూర్చి ఒక ఉల్లేకనం ఈ విధముగా గలదు. వారు ఇస్లాం అవరించక ముందు నుండి అరబి భాష వ్రాసేవారు. వాస్తవానికి ఆ కాలంలో అరబి వ్రాసేవారు చాలా తక్కువ సంఖ్యలో ఉండేవారు. హజ్రత్ అబస్ మరియు హజ్రత్ అబూ బుర్దా బిన్ నియార్ ఇస్లాంను స్వీకరించినప్పుడు ఆ ఇరువురు బనూ హారిస విగ్రహాలను కూలగొట్టేవారు. హజ్రత్ ఉమర్ మరియు హజ్రత్ ఉస్మాన్ (రజి) ఇరువురు ఈ ఇరువురినే సద్కా వసూలు చేయడం కోసం పంపేవారు. అనగా కోశాగార శాఖ కూడ వీరికే అప్పగించబడినది. ( అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 238, ప్రచురణ దారుల్ అహయా త్తురాస్ అల్ అరబి బెహ్రూత్ 1996). ప్రవక్త సల్లం కాలములోనే హజ్రత్ అబూ అబస్ చూపు కోల్పోయిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక కర్ర బహుకరించి దీనితో చూపు పొందమని అనిరి. ఆ కర్ర వారి ముందు కాంతిని వెదజల్లేది. ( అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబా, సంపుటి పుట 222, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005). దీనిని మరొ విధముగా కూడ భావించవచ్చును. ఈ కర్ర మీ చేతిలో ఉండును. ఏ విధముగానైతే గ్రుడ్డివారు కర్రను సహాయముగా చేసుకొని నడుస్తుంటారో అదే విధముగా నడుస్తుండ వచ్చును. బహుశా ఆ కర్రలో వెలుగు కూడ వచ్చునట్లు ఉండవచ్చును. లేదా కొన్ని సందర్భాలలో రాత్రివేళ చూపు మందగించవచ్చును.ఆ సమయంలో వెలుతురు వచ్చునది కాబోలు. ఎందుకనగా మరి కొందరు అనుచరులను గూర్చి కూడ ఇలాంటి సంఘటణలు వినబడుతుంటాయి. కొన్ని సందర్భాలలో వారు రాత్రివేళ ప్రయాణం చేయుచున్నప్పుడు వారి కర్రల నుండి వెలుగు వచ్చేది. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పుట 693, హదీస్ 13906, ముసన్నిద్ అనస్ బిన్ మాలిక్ ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998). మరో కథనము ఇట్లు గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముగ్గురు అనుచరులు ప్రయాణము చేయుచుండిరి. రాత్రి చీకటి యుండెను. ఇదే విధముగా వారికి ఒక దృశ్యమును చూపగా వారి ముందు కాంతి వెలుచుండెను.

హజ్రత్ అబూ అబస్ కుమారుడు ఒకరు ఇలా ఉల్లేఖించెను. హజ్రత్ అబూ అబస్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నమాజ్ సల్పుతుండేవాడు. ఆ తరువాత తన తెగ బనూ హారిసవైపు వెళ్ళేవాడు. ఒక రోజు రాత్రి వేళ వర్షం కురుస్తుండగా, వారు తమ ఇంటి వైపు వెళుచుండిరి. ఆ సమయంలో వారి చేతి కర్ర నుండి వెలుగు రావడం ప్రారంభమైనది. అది దారిలో వారి కొరకు ఒక వెలుగుగా మారింది.

( అల్ ముస్తద్రిక్ అలా సహీహైన్ సంపుటి 6, పుట 2028, హదీస్5495, ప్రచురణ మక్తబ నజారుల్ ముస్తఫా, అల్ బాజ్).

వారు అనారోగ్యానికి గురైనప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్హు వారిని పరామర్శించుటకు వచ్చిరి. అప్పుడు వారు స్పృహ కోల్పోయి వుండిరి. స్పృహలోకి రాగానే మీ పరిస్థితి ఎట్లున్నదని హజ్రత్ ఉస్మాన్ అడిగిరి. మేము మా పరిస్థితిని మంచిగానే పొందుచున్నాము. కాని ఒంటెకు గంట కట్టే త్రాడు మాతో లేదా పంచిపెట్టేవారు పొరపాటున పోగొట్టినారు. ఇప్పటికి మేము దానితో మోక్షము పొందలేదు. ( అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 238, ప్రచురణ దారుల్ అహయా అత్తారాసుల్ అరబి, బెహ్రూత్ 1996) వీరు చందా సంచాలకులు . నేను ముందుగా తెల్పినట్లు సద్ఖా మరియు జకాత్‌లను వసూలు చేయుటకు పంపబడేవారు. వారి బాధ్యత, విశ్వాసం ఎంత ప్రామాణికముగా ఉన్నదనగా, ఒంటెను బందించు ఒక త్రాడు ఎక్కడో తప్పిపోయినది. దానికోసం జీవితపు చివరి క్షణాల వరకు ఆందోళన చెందుతూనే ఉన్నారు. మరణం సమయంలో కూడ ఆ విషయమే గుర్తుకు వస్తుంది. ఆ త్రాడు పరలోకములో మా కొరకు అక పరీక్షగా నిలువకూడదని భయపడేవారు. వీరిలో దైవభీతి, విశ్వాసం ఈ ప్రామాణికంలో ఉన్నది.

నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కంటే తొందరగా అస్ర్ నమాజ్ చదివించేవారు మకొరకు లేకుండిరని హజ్రత్ అనస్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించిరి. అన్సార్‌లోని ఇద్దరి గృహములు మస్జిద్ నీబ్వ నుండి అందరికంటే దూరముగా వుండెను. ఒకరు హజ్రత్ అబూలబాబ బిన్ అబ్దుల్ మున్జిర్ కాగా మరొకరు హజ్రత్ అబూ అబస్ బిన్ జబర్. అబూలబాబ గృహము ఖుబాలో వుండెను. హజ్రత్ అబూ అబస్ గృహము బనూ హారిసలో వుండెను. చాలా దూరంలో బహుశా 2 లేదా రెండున్నర మైళ్ల దూరంలో వీరి గృహాలు ఉండేవి. వీరిద్దరు అనుచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నమాజ్ చదివి తమ జాతికి తిరిగిపోగా అప్పటి వరకు అక్కడ అస్ర్ నమాజ్ చదివేవారు కాదు. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 4, పుట 607, హదీస్ 12516) అనగా వారికి చాలా వేగంగా నడిచే అలవాటు గలదు. అంత దూరాన్ని ప్రయాణించి వచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నమాజ్ సల్పేవారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబస్ ఉల్లేఖించిరి. అల్లాహ్ తఆలా మార్గములో తమ పాదములకు మట్టి తగిలించుకున్న వ్యక్తిపై అల్లాహ్ తఆలా అగ్నిని నిషేధించెను. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5, పుట 469, హదీస్ ) అనగా అల్లాహ్ తాలా మార్గములో జిహాద్ చేయువారు, అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా నడుచుకునేవారు. తమను తాము కష్టాలలో పడేసుకునే వారు వీరిలో లెక్కింపబడుతారు. అదే విధముగా ప్రచారం కొరకు ప్రయాణం చేసేవారు. చాలా కాలం నుండి మస్జిద్‌లో సామూహిక నమాజ్ సల్పుటకు వచ్చువారు. వీరందరు కూడ అందులో లెక్కింపబడుదురు. ఇలాంటి వారిపై నరకను అగ్ని నిషేదించబడును.

మరో అనుచరులు హజ్రత్ అబూ ఉఖైల్ బిన్ అన్సారి యుండిరి. వారి తండ్రి పేరు అబ్దుల్లాహ్ బిన్ సాలబ. హిజ్రి 12వ సం॥లో యమామ యుద్ధములో వారు మృతి చెందిరి. వీరి పూర్తి పేరు అబ్దుర్రహ్మాన్ ఇరాషి బిన్ అబ్దుల్లాహ్ కాగా, మరోపేరు అబ్దుల్ హుజ్జా గా ఉండెను. ఇస్లాం స్వీకరించక ముందు వారి పేరు అబ్దుల్ ఉజ్జా యుండెను. ఇస్లాం స్వీకరించిన తరువాత రసూలుల్లాహ్ అబ్దుర్రహ్మాన్ అని వారికి నామకరణం చేసిరి. బలీ జాకితి చెందిన ఒక వర్గము బనూ ఉనైఫ్‌నకు వారు చెందినవారు మరియు అన్సారి వంశమునకు చెందిన బనూ జజ్‌బా బిన్ కలఫ్ తెగకు చెందినవారై యుండిరి. వీరికి అబూ ఉఖైల్ అనే బిరుదు గలదు వీరు ఈ బిరుదుతోనే ప్రాచుర్యం పొందారు. బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు అన్ని యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వుండిరి. యమామ యుద్ధములో హిజ్రి 12వ సం॥ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఖిలాఫత్‌లో అమరులైరి. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 248-249, ప్రచురణదారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్






1996). వారు ఇస్లాంను స్వీకరించు సంఘటన ఇలా గలదు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు వీడుకోలు పలికి మదీనా మనవ్వర చేరుకొనిరి. ఒకరోజు ఒక నవయువకుడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొనెను. ఇస్లాంను స్వీకరించడమే గాకుండా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తాలపై బైఅత్ కూడ చేసెను. ఆ తరువాత విగ్రాహాలను పూర్తిగా వ్యతిరేకించేవాడు. ఆ సందర్భములో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యువకుడిని నీ పేరు ఏమిటని ప్రశ్నించిరి?. అందుకు అతడు అబ్దుల్ ఉజ్జా అని సమాధానం ఇచ్చెను. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పేరు సరికాదు. నేటి నుండి నీపేరు అబ్దుర్రహ్మాన్. అప్పుడు వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన పేరునే తన పేరుగా పెట్టుకొనిరి. ఆ తరువాత వారు నాపేరు అబ్దుల్ ఉజ్జాకాదు, అబ్దుర్రహ్మాన్ అని ప్రచారం చేసుకొనెను. వీరి వంశంలో ఇరాష బిన్ ఆమిర్ అనే ఒక వ్యక్తి ఉండేవాడు. అతని వలన వీరిని కూడ ఇరాషి అని పిలుచేవారు. ( ఆస్మాని హిదాయత్‌కే సత్తర్ సితారే, తాలిబ్ హాష్మి, పుట 491-492), ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దానము చేయాలని ఆదేశించినప్పుడు రాత్రంతా పని చేసి లభించిన దానిని దానము చేయు అనుచరులలో వారు కూడ ఒకరు. వారి గురించి బుఖారిలో ఇట్లు గలదు. హజ్రత్ అబూ మసూద్ ఇట్లు ఉల్లేఖించిరి. దానము గురించి మాకు ఆదేశము అందినప్పుడు మేము హమాలీ పని చేసేవారము. హజ్రత్ అబూ అఖీల్ సగం సేరు ఖర్జూరలను వారు చేసిన కూలి సగం డబ్బులతో తీసుకవచ్చేవారు. మరోవ్యక్తి వారికన్న ఎక్కువ తీసుకవచ్చినప్పుడు ఒక దాంబికుడు ఇట్లు అనెను. అల్లాహ్‌కు ఆ వ్యక్తి దానము ఏ మాత్రం అవసరం లేదు. రెండవ వ్యక్తి కేవలం చూపించుటకే దానము చేసెను. అప్పుడు అత్తోబా సూక్తి 79, అవతరించెను). విశ్వాసులు ఆనందముతో సద్ఖా చేయునప్పుడు దాంబికులు ఆసూయతో వారిపై నిందలు మోపెదరు. కూలి పని కాకుండే మరో జీవనాధారము లేని వారిపై కూడ.వారు త్యాగాలు చేసినప్పటికి దాంబికులు వారిని హేళన చేయుదురు. అల్లాహ్ వారిని పట్టుకొని కఠినముగా శిక్షించును. (సహి బుఖారి కితాబు త్ఫ్సీర్, సంపుటి 10, పుట 371, హదీస్ 4668).

అల్లాహ్ తాలా ప్రేమను పొందుటకు వారు చిత్రాను చిత్రమైన మార్గాలను అనుసరించేవారు.

అల్లామా ఇబ్నె హజర్ అస్ఖలాని ఇట్లనిరి. వీరిని సాహిబుస్సా అని కూడ అంటారు. ఎందుకనగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ తన ధనములోని అర్థ భాగము తీసుకొని వచ్చినప్పుడు అన్సార్‌లోని పేద ముస్లిములలో ఒక వ్యక్తి అబూ ఉఖైల్ ముందుకు వచ్చి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! రెండు సేర్ల ఖర్జూరముల బదులు నేను రాత్రంతా బావి మోట నడిపినాను. ఒక సేరు నేను నా కుటుంబ సభ్యుల కొరకు వుంచుకోగా రెండవ సేరు ఇది. అల్లాహ్, అతని ప్రవక్తకు అబూఉఖైల్ సేరు అవసరం లేదని దాంబికులనిరి. అప్పుడు అల్లాహ్ తఆలా ఇట్లనెను. الذين يلمزون المطوعين من المؤمنين في الصدقات والذين لا يجدون الا جهدهم అనగా ఆనందముతో అహమహమికతో దానము చేయు విశ్వాసుల పట్ల ఎగతాళి చేయువారే ఈ దాంబికులు. వారు తమ కష్టార్జితం తప్ప ఎలాంటి స్తోమత కలిగిలేరు. ముసైలమ కజ్జాబ్‌పై తుది దాడి చేసిన అనుచరులు వీరే. ఇబ్నె సాద్ ఇట్లు తెలిపిరి. యమామ యుద్ధము రోజున ముస్లిములలో అందరి కంటే ముందు హజ్రత్ అబూ ఉఖైల్ అనీఫీ గాయపడిరి. వారి భుజములు-హృదయము మధ్య బాణము తగిలెను. అది తగిలి వంకరైపోయెను. దానితో వారు అమరులు కాలేదు. కనుక వారిని వారి గుడారములోకి చేర్చబడెను. యుద్ధము తీవ్రరూపం దాల్చినప్పుడు అన్సార్లను యుద్ధము చేయాలని ప్రేరేపించుచున్న హజ్రత్ మాన్ బిన అదీ పిలుపు వారు వినిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇట్లనిరి. అన్సార్ వద్దకు పోవుటకు హజ్రత్ అబూ ఉఖైల్ సిద్ధమైరి. నేనిట్లంటిని. ఓ అబూ ఉఖైల్ మీరు కోరునదేమిటి? యుద్ధము చేయు శక్తి మీలో లేదు. పిలుచుచున్న వ్యక్తి నా పేరుతో పిలిచెను. అతడు యుద్ధము చేయగల అన్సార్లను పిలుచుచున్నాడు, క్షతగాత్రులను కాదని నేనంటిని. హజ్రత్ అబూఉఖైల్ ఇట్లనిరి. అతడు అన్సార్లను పిలిచినాడు. నేను గాయపడినను అన్సార్లలోని వాడనైనందుకు మోకాళ్లపై నడుచుకుంటూ పోవలసి వచ్చినను నేను తప్పక వెళుతాను. హజ్రత్ ఇబ్నె ఉమర్ ఇట్లనిరి. హజ్రత్ అబూ ఉఖైల్ తన నడుము బిగించుకొనిరి. తన కుడి చేతిలో నగ్న ఖడ్గము పట్టుకొనిరి. ఓ అన్సార్! హునైన్ యుద్ధము వలె తమ శత్రువులపై మరల దాడి చేయండని ప్రకటించిరి. కావున అన్సర్ గుమికూడిరి. అల్లాహ్ వారిని కరుణించుగాక! ముస్లిములు అతి సాహసముతో శత్రువుల వైపు బయలు దేరిరి. తుదకు శత్రువులు ఏమి చేయలేక మైదానము వీడి ఒక తోటలో తలదాచుకొనిరి. హజ్రత్ ఇబ్నె ఉమర్ ఇట్లనిరి. నేను అబూ ఉఖైల్‌ను చూడగా గాయపడిన వారి చెయ్యి తెగి క్రింద పడిపోయెను. వారి శరీరముపై 14 గాయాలుండెను. వాటిలోని ప్రతి గాయము తీవ్రమైనదే. అల్లాహ్ శత్రువు ముసైలమ హత్యకు గురైె అక్కడ పడివుండెను. హజ్రత్ అబూ ఉఖైల్ గాయాలపాలై క్రింద పడివుండిరి. వారు తుది శ్వాసలు తీసుకొనుచుండిరి. నేను వంగి వారితో ఇట్లంటిని. ఓ అబూ ఉఖైల్! నబ్బైక్ నేను సిద్ధముగా వున్నానని వారనిరి. సరిగ్గా మాట్లాడలేకున్నా విజయము ఎవరికి లభించినదని అనిరి. ముస్లిములు విజయము పొందినందున మీకు శుభవార్త అని నేనంటిని. అల్లాహ్ శత్రువు ముసైలమా కజ్జాబ్ హత్యకు గురయ్యెనని నేను ప్రకటించితిని. ఇందుకు వారు ఆకాశము వైపు వ్రేలు చూపుచు అల్లాహ్‌ను పొగుడుచు తుది శ్వాస విడిచిరి. అల్లాహ్ వారిని కరుణించుగాక! అల్లాహ్ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

నమాజ్ తరువాత నేను పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివిస్తాను. మొదటి జనాజ గౌ॥ మౌలానా అబ్దుల్ అజీజ్ తాదిఖ్ మురబ్బి సిల్సిల మంగ్లాదేశ్ గారిది. 26 జూలై 2018వ తేదీన వారు మృతి చెందిరి. انا لله وانا اليه راجعون- నాలుగవ తరగతి చదువుచుండగా వీరు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల సహవాసములో వారు శిక్షణ పొందిరి. దేశ విభజన తరువాత విదేశీ విద్యార్థులు తమ తమ దేశమునకు తిరిగి పంపబడిరి. కనుక వారు బంగాల్ వెళ్లిపోయిరి. జామిఅ అహ్మదియ్య రబ్వా నుండి షాహిద్ పట్టా పొందిన తరువాత మౌల్వీ ఫాజిల్ పట్టా పొందిరి. అనంతరం వివిధ ప్రాంతాలలో మురబ్బిగా, ముబల్లిఘ్‌గా సేవలందించిరి. పవిత్ర ఖుర్ఆన్ అనువాదము కొరకు ఏర్పడిన బోర్డులో కూడ వీరుండిరి. అల్లాహ్ మార్గములో ఖైదీగా వుండే అవకాశము లభించినది. దుఃఖితులలో భార్య, ముగ్గురు కూమారులు, ఇద్దరు కుమార్తెలతో పాటు అనేక మనుమలు, మనుమరాళ్లు వున్నారు. అల్లాహ్ వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సత్కార్యమెఅఉలను వారి సంతానము కొనసాగించుటకు అనుగ్రహింపబడుదురు గాక!

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహబూబ్ నగర్ (తెలంగాణ)

(2వపేజి తరువాత)

మరి ప్రజలెందుకు నేరాలు చేస్తున్నారనే ఆలోచనలను మీ మదిలోకి రానివ్వకండి. ఎందుకనగా నేరాలు కూడ దేవుని విధి ధర్మానికి కట్టుబడి ఉన్నవి. కావున బాహ్యాముగా వారు ధర్మశాస్త్ర చట్టాల నుండి వారు అతీతులుగా వ్యవహరిస్తున్నను సృష్టి ధర్మము అనగా దేవుని విధి ధర్మానికి మాత్రం అతీతులు కారు. అలాంటప్పుడు నేరస్థుల తలలు దైవాధికార భేడీల నుండి ఎలా తప్పించుకోగలవు?. ఈ బ్రిటీష్ ఇండియా దేశంలో దొంగతనాలు కూడ జరుగుతాయి. హత్యలు కూడ జరుగుతుంటాయి. వ్యభిచారం, మోసాలు, మొ॥లగు నేరాలు జరుగుతూనే ఉన్నాయి. అంతమాత్రమునే ఆంగ్లేయ ప్రభుత్వం ఈ దేశంలో లేదని మనం చెప్పగలమా?. అధికారం ఉన్నది. కాని ప్రభుత్వమే కావాలని ప్రజల జీవితాన్ని విచ్ఛిన్నం చేసే కఠిన చట్టాలు అమలు చేయకూడదని నిర్ణయించుకున్నది. అలా కాకుండ ప్రభుత్వమే నేరస్థులను ఒక కారాగారంలో బంధించి నేరాలను అరికట్టుటకు ప్రయత్నించినచో ఎంతో సులభముగా ఈ నేరాలన్నింటిని అరికట్టగలదు. లేదా కఠినంగా శిక్షించినచో ఈ నేరాలన్ని కనుమరుగై పోతాయి. కావున మీరు కూడ అర్థం చేసుకోగలరు. ఏ దేశంలో మధ్యపానం కొనసాగుతుందో, వ్యభిచార కత్తెలు పెరుగుచున్నారు, హత్యలు, దొంగతనాల సంఖ్యలు పెరుగుచున్నది. ఇవన్ని ఈ దేశంలో ఆంగ్లేయ ప్రభుత్వం లేనందుకు ఇలా జరగడం లేదు. పైగా చట్టాలను కఠినం చేసి, కఠినమైన శిక్షలు విధించి పాల్పడుచున్న నేరాల సంఖ్యలను తగ్గించే పూర్తి అధికారం ప్రభుత్వాలకు గలదు. దేవుని రాజ్యానికి భిన్నముగా ఎలాంటి స్థాయి, సామర్థతలేని ఈ మానవ ప్రభుత్వమే ఇలాంటి అధికారాలను కలిగి యున్నచో దేవుని ప్రభుత్వానికి మరి ఇంకెన్ని అధికారాలు, స్వయం ప్రతిపత్తులు కలిగియుంటాయి. ఒకవేళ దేవుని చట్టాలును వెంటనే కఠినముగా మార్చి, వ్యభిచారం చేసే వారందరిపై పిడుగులు పడినచో, దొంగతనాలు చేసే ప్రతి ఒక్కరి చేతులు కుళ్ళి, నశించి ఊడిపోయినచో, ప్రతి దుష్టుడు, దైవాన్ని , అతని ధర్మాన్ని తిరస్కరించు ప్రతిఒక్కరు ప్లేగు వ్యాధికి గురై చనిపోయినచో ఈ ప్రపంచీకులందరు కేవలం ఒకే ఒక్క వారం పూర్తిగాక ముందే సత్పురుషులు, పుణ్యాత్ములుగా మారిపోవుదురు. కావున దేవుని రాజ్యం భూమండలంపై గలదు. కాని ఆకాశ ప్రభుత్వ చట్టాల వెసులుబాటు వలన నేరస్తులు త్వరగా పట్టుబడని విధముగా స్వతంత్రమును పొందియున్నారు. కాని శిక్షలు మాత్రం తప్పకుండా పడును. భూకంపాలు వస్తాయి. పిడుగులు పడుతాయి. పర్వతపు అడువులు మంటలు అంటుకొని అగ్నికి ఆహుతి అయినట్లుగా మంటలు అంటుకొని కొన్ని వేల మంది ప్రాణాలు గాలిలో కలసిపోతాయి. పడవలు మునిగిపోతుంటాయి. రైలు ప్రమాదాలు సంభవించి వందల సంఖ్యలో ప్రాణాలు విడిచెదరు. తూఫాన్‌లు సంభవించును. భవనాలు కూలిపోవును. పాము కాటుకు బలి అగుదురు. అడివి మృగాలు చీల్చివేయును. అంటువ్యాధులు ప్రభలును. నేరస్థులను నామరూపాలు లేకుండా చేయుటకు దేవుని సృష్టి ధర్మం ఒకే ద్వారము కాకుండా అనేక ద్వారములను తెరచి ఉంచినది. అయినా కూడ దేవుని రాజ్యం భువిపై లేదని ఎందుకు అంటూ ఉంటారు. నిజమేమనగా రాజ్యాధికారం ఉన్నది. నేరస్థులదరి చేతులకు భేడిలు వేసి, కాళ్ళకు గొలుసులు కట్టి ఉన్నవి. కాని దేవుని విజ్ఞత వలన, అతడు చట్టాలను సౌలభ్యముగా రూపకల్పన చేసినందున ఆ గొలుసులు, ఆ భేడీలు ఎలాంటి ప్రభావాన్ని చూపలేవు. కాని మానవుడు తన పద్ధతిని మార్చుకోలేకపోయినచో అవి అతనిని నరకం వరకు తీసుకవెళ్ళుతాయి. ఆ తరువాత నేరస్థుడు చనిపోకుండా, బ్రతుకుండ ఉండేటువంటి శిక్షకు గురి చేస్తాయి. మొత్తానికి చట్టాలు రెండు రకాలు. ఒకటి దేవదూతలకు సంబంధించిన చట్టం, అనగా అవి కేవలం విధేయత కొరకే సృష్టించబడ్డాయి. వాటి విధేయత కేవలం వాటి జ్యోతి స్వభావములోని ఒక భాగం. అవి పాపాములు చేయలేవు. అదే విధముగా అవి పుణ్యములో కూడ అభివృద్ధిని సాధించలేవు. రెండవ చట్టం మానవుల కొరకు నిర్దేశించినది. అనగా మానవ స్వభావంలో ఉన్నది. వీరు పాపాలు చేయవచ్చును, పుణ్యాలలో కూడ అభివృద్ధి చెందవచ్చును. ఈ రెండు స్వభావిక చట్టాలు మార్చులేనివి. ఏ విధముగానైతే దేవదూతలు మానవులుగా మారరో, అదే విధముగా మానవులు కూడ దేవదూతల వలే పరివర్తనం చెందలేరు. ఈ రెండు చట్టాలను మార్చలేరు. స్థిరమైనవి, నిశ్చలమైనవి. అందుకే ఆకాశ ప్రభుత్వం భువిపై కొనసాగలేదు, భూమండల ప్రభుత్వాన్ని ఆకాశప్రజల కొరకు కొనసాగించలేము. మానవ తప్పిదాలు ఒకవేళ క్షమాపణల ద్వారా అంతమైనచో మానవుడు దేవదూతల కన్న ఉన్నత స్థాయిని పొందగలడు. క్షమాపణల ద్వారా మానవ పాపాల నుండి విముక్తిని పొందవచ్చును. దైవ విజ్ఞతతోనే కొందరిలో పొరపాటు లక్ష్యంను మిగిలి ఉండేలా చేసాడు. ఫలితముగా పాపములు వారి బలహీనతలను గూర్చి వారికి జ్ఞప్తి చేస్తుంటాయి. ఆ తరువాత క్షమాపణలు యాచించి కాపాడబడుదురు. ఈ చట్టాన్నే మానవుల కొరకు నిర్ధారించబడింది. దీనినే మానవ స్వభావం కోరుతుంది. మరిచి పోవడం, తప్పులు చేయడం మానవ నైజం. దేవదూతల నైజం కాదు. అలాంటప్పుడు దేవదూతల కొరకు నిర్ధారించిన చట్టాన్ని మానవుల కొరకు ఏ విధముగా అమలు చేయబడుతుంది. దేవుని వైపు బలహీనతలను సూచించడం పాపమవుతుంది. భూమండలంపై బహిర్గతమయ్యే ఇవన్నియు కేవలం చట్ట ఫలాలు. నవూజ్ బిల్లాహ్ దేవుని చక్రవర్తితత్వం, అధికారం, గౌరవం ఆకాశం వరకే పరిమిత మవ్వడానికి అతడేమైన బలహీనుడా?.లేకా భిన్న ఆధిపత్యమును భువిపై చెలాయించడానికి భూమండలానికి మరొక దేవుడు ఉన్నాడా?.దేవుని రాజ్యం కేవలం ఆకాశంలోనే ఉన్నది, ఇప్పటి వరకు భువిపై లేదని వాదనలు చేయడం క్రైస్తవులకు సబబు కాదు. ఎందుకనగా వారి దృష్టిలో ఆకాశమంటు ఏమి లేదు. కావున ఈ కోణంలో చూసినచో దేవుని రాజ్యమంటు ఉన్న ఆకాశం ఇప్పుడు లేదు, పైగా భువిపై కూడ దేవుని రాజ్యం ఏర్పడలేదు. మొత్తానికి దేవుని రాజ్యం ఎక్కడా లేదు. ఇవన్నియు ప్రక్కకు పెట్టినచో మనము స్వయముగా దేవుని రాజ్యమును ఈ భువిపై మన కన్నులతోనే చూస్తున్నాము. అతని ధర్మము ప్రకారం మన ఆయుష్షు పూర్తి అవుతుంది. మన స్థితులు మారుతుంటాయి. వివిధ రకాల సౌఖ్యాలను, బాధలను మనము చూస్తూనే ఉన్నాము. దేవుని ఆజ్ఞతోనే వేల మంది మరణిస్తున్నారు, వేలాది మంది జన్మిస్తున్నారు. దుఆలు ఆమోదింపబడుతాయి. సంకేతాలు బహిర్గతమవుతాయి.

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

(12వ పేజీ తరువాత చదువుము)

ఇదే విధముగా మరో సందర్భమున యుద్ధములో లభించిన ధనమును పంచిపెట్టుట గురించి అక అన్సారీ ఇట్లు వివమర్శించెను. ఓ రసూలుల్లాహ్! ఇదేమి విచిత్రము. రక్తము మా ఖడ్గముల నుండి ప్రవహించగా ధనమును ముహాజిర్లలో పంచిపెట్టుచున్నారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో అమోఘమైన సమాధానమిచ్చుచు ఇట్లనిరి. యుద్ధములో వచ్చిన ధనమును ముహాజిర్లు తీసుకొని పోగా మీరు అల్లాహ్ ప్రవక్తను మీ గృహములకు తీసుకపోవుటకు మీరు ఇష్టపడరా!

ఈ సమాధానముతో ఆ విమర్శకుడు నోరుమూసుకోవడమే కాక అన్సార్ సమూహము మొత్తం అతన్ని నిందించసాగెను.

వాస్తవానికి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడైనా ధనమును పంచిపెట్టుటలో కొన్ని ప్రత్యేక కారణముల వలన ఎవరుకైనా ప్రాధాన్యత ఇచ్చినారంటే అందులో కూడ న్యాయమును విడిచి పెట్టలేదు. ఆయా ధనములోని 5వ భాగమును పంచిపెట్టుటలో వారికి పూర్తి హక్కు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు యుండెను. కాని ఇందులో కూడ తనకు, తన చిరంజీవులకు కేటాయించేవారు కాదు. చాలా మంది ఖైదీలు రాగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అవసరమున్న ప్రజలకు పంచుచున్నారని చూసిన వారి ప్రియమైన కూతురు ఫాతిమా రజి. తమ కుటుంబ అవసరాల కొరకు ఒక సేవకున్ని అడుగుచు అనగా ఇసుర్రాయి విసురుచు నా చేతులు బొబ్బిళ్లు పడ్డాయని తెలిపిరి. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "అల్లాహ్ ప్రమాణముగా! నేను నీకు సేవకున్ని ఇచ్చి అహ్లె సుఫ్ఫ అనగా నిరుపేదలకు కడుపు కోత విధించలేను. వారు ఆకలితో అలమటించుచున్నారు. వారి ఆకలి తీర్చుటకు ధాన్యములు లేవు. నేను ఖైదీలను విక్రయించి నిరుపేదల ఆకలి తీర్చుతాను."

వారు తమ కూతురు కొరకు ఒక ఉపాయము సూచించిరి. అనగా ఫర్జ్ నమాజ్ తరువాత సుబ్‌హానల్లాహ్, అల్‌హందులిల్లాహ్, అల్లాహు అక్బర్‌ను పఠించుము. ఇది ఖైదీ, సేవకుని బహుమానము కంటే ఉత్తమము.

గౌ|| శ్రోతలారా! నేను ఆరంభములో అల్ మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిని పఠించితిని. ఇందులో శత్రువుతో కూడ న్యాయబద్ధంగా వ్యవహరించాలని బోధించబడెను. ఈ కోణములో పలు సంఘటనలను ప్రస్తావింతును.

ఒక సారి కొందరు అనుచరులను ముందస్తు సమాచారము తెలుసుకొనుటకు పంపబడెను. ఎందుకనగా యుద్ధ వాతావరణము యున్నందున పరిస్థితులపై నిఘా వుంచవలసి యుండెను. ఇంతలోనే శత్రువులోని కొందరు వ్యక్తులు హరమ్ హద్దులలో తారసపడిరి. మేము వీరిని ప్రాణాలతో విడిచిపెట్టినచో వీరు వెళ్లి మక్కా వారికి సమాచామందింతురు. తద్వారా వారు మమ్ములను చంపివేస్తారనే ఆలోచనతో వారిపై దాడి చేసిరి. ఆ అవిశ్వాసులలో ఒకరు హతమయ్యెను. ఈ సమాచార బృందము తిరిగి మదీనా చేరుకోగానే వెనుకనే మక్కా వారు కూడ చేరుకొని మా ఇద్దరు వ్యక్తులు హరమ్‌లో హతమార్చబడినారని ఫిర్యాదు చేసిరి. వాస్తవానికి వీరు ఇంతకు ముందు కూడ హరమ్ లోపల ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దౌర్జన్యము చేసేవారు. ఈ విధముగా ఫిర్యాదు చేయుటకు వారికి ఎలాంటి హక్కు లేకుండెను. అయినను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయమును చూడండి! వారు మక్కావారితో ఇట్లనిరి. అవును మీతో అన్యాయము జరిగినది. కనుక వారి నష్టపరిహారము హతుల వారసులకు ఇప్పించిరి.

సులహ్ హుదైబియా నిబంధనలలో ఒక నిబంధన ఇట్లుండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేరదలచిన వ్యక్తి చేరవచ్చును. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలోని ఎవరైనా మక్కా వచ్చినచో అతన్ని తిరిగి పంపవలసిన అవసరం లేదు. కాని ఎవరైనా పురుషుడు ఇస్లాం స్వీకరించినను ముస్లిముల వద్దకు మదీనా పోయినచో అతన్ని తిరిగి మక్కా వారి వద్దకు పంపబడును.

ప్రొ|| ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యానీ, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

మహా గొప్ప న్యాయమూర్తి హ్రజత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా తమ మనోభావాలను త్యాగము చేసి ఈ ఒప్పందమును ఎలా పూర్తి చేసినారో చూడండి.

ఈ ఒప్పందము వ్రాయుచుండగానే ఖురైషీయుల ప్రతినిధి సుహైల్ బిన్ అమర్ కుమారుడు గతములోనే ఇస్లాం స్వీకరించిన అబూజందల్ వచ్చెను. మక్కా వాసులు అతన్ని బంధించి చాలా హింసించుచుండిరి. బేడీలలో బంధించియున్న అతను ఏదో ఒక రకంగా హుదైబియా చేరుకొనెను. దైవికముగా అతని తండ్రి సుహైల్ ఈ నిబంధనను వ్రాయించుచున్నప్పుడే అతడు హుదైబియాకు చేరుకొనెను. అబూజందల్ తీవ్రమైన దుఃఖముతో గట్టిగా ఇట్లనెను.

ఓ ముస్లిములారా! అల్లాహ్ కొరకు నన్ను రక్షించుము. ముస్లిములు ఈ దృశ్యమును చూచి తీవ్ర ఆందోళనకు గురైరి. కాని సుహైల్ కూడ తన మొండితనమును వీడలేదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనెను. ఈ ఒప్పందము ప్రకారము నేను మొదటి సారి ఈ విషయమును అడుగుచున్నాను. అబూజందల్‌ను నాకు అప్పగించండి. ఇంకా ఒప్పందము పూర్తి కాలేదని వారనిరి. అబూజందల్‌ను మీరు తిరిగి పంపనిచో ఈ ఒప్పందమును అంగీకరించమని సుహైల్ అనెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైల్‌కు నచ్చచెప్పుటకు ప్రయత్నించిరి. కాని అతని మొండితనము వలన చాలా దుఃఖకర పదములలో ఇట్లనిరి. "ఓ అబూజందల్! సహనము పాటించుము. అల్లాహ్ సహాయమును యాచించుము. నీ కొరకు, నీ లాంటి ఇతర బలహీన ముస్లిముల కొరకు అల్లాహ్ స్వయముగా ఏదో ఒక పరిష్కారము తప్పక చూపును. కాని మేమిప్పుడు విధి లేని స్థితిలో యున్నాము. ఎందుకనగా మక్కా వాసులతో ఒప్పందము జరుగుచున్నది. ఇప్పుడీ ఒప్పందమునకు విరుద్ధముగా మేమెలాంటి చర్య చేపట్టలేము."

(సీరత్ ఇబ్నె హిష్షామ్ హాలాత్ సులహ్ హుదైబియా)

ఇది ఎలాంటి ఒప్పందమనగా హ్రజత్ ఉమర్ రజి. లాంటి ధైర్యవంతులు కూడ ఆందోళన చెందుచుండిరి. కాని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సున్నితమైన భావాలను కూడ త్యాగము చేసి ఈ ఒప్పందములోని ఒక్కొక్క నిబంధనను పాటించిరి. దీని ఫలితముగా హుదైబియా ఒప్పందము తరువాత కేవలం మూడు సం||లలోపే వారు పది వేల పవిత్రులతో సహా విజయవంతముగా మక్కాలో ప్రవేశించు అనుగ్రహము పొందిరి.

గౌ|| శ్రోతలారా! బైతుల్లాహ్ తాళం చెవి గల ఉస్మాన్ బిన్ తల్హాతో బైతుల్లాహ్ తలుపు తెరవాలని ఒకప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనగా అతడు నిరాకరించెను. అప్పుడుతనితో వారిట్లనిరి. "ఓ ఉస్మాన్! చూస్తూ వుండు. ఒక రోజు ఈ తాళం చెవి నా వద్దకు వచ్చును. మక్కా జయించిన రోజు వారు ఉస్మాన్ బిన్ తల్హాతో తాళం చెవి తీసుకొని, బైతుల్లాహ్ తలుపు తెరిచి దానిని విగ్రహములతో పవిత్రము చేసిరి.

ఇక ఈ తాళం చెవి బనూ హాశిమ్‌కు అప్పగించాలని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హ్రజత్ అబ్బాస్ రజి. అనిరి. ఆ మహా గొప్ప న్యాయమూర్తి కొరకు ప్రాణ త్యాగము చేయుదును గాక! వారు ఆ తాళం చెవిని సుదీర్ఘ కాలము నుండి బైతుల్లాహ్ తాళం చెవి యుంచుకున్న ఉస్మాన్ బిన్ తల్హకు తిరిగిచ్చి ఇక ముందు కూడ ఈ తాళం చెవి నీ దగ్గర, అనంతరం నీ సంతానములో కొనసాగునని అనిరి. ఫలితముగా ఉస్మాన్ బిన్ తల్హ తక్షణమే ఇస్లాంలో చేరెను. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ وَّبَارِكْ وَسَلِّمْ

ప్రజల హక్కులను చెల్లించుటలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా జాగ్రత్త పడేవారు. రుణదాతల రుణమును తిరిగిచ్చుటలో చాలా గట్టిగా ఆదేశించేవారు. రుణగ్రహీత రుణము తిరిగి చెల్లించకుండానే చనిపోయినాడని తెలిసినచో అతని జనాజ నమాజ్ చదివించేవారు కాదు.

ఎవరికైనా బాధ కలిగినచో, ఇబ్బంది ఏర్పడినచో అతనితో క్షమాపణ కోరనిదే, ఆ వ్యక్తితో రాజీ పడేవారు కాదు. వారి స్వంత పరిస్థితి ఇట్లుండెను.

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

నసర్ అధ్యాయము అవతరించిన తరువాత (ఇందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త యుండెను) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపన్యాసము చేసిరి. దానిని అనుచరులు విని చాలా రోధించిరి. అనంతరం హుజూర్ సల్లం ఇట్లనిరి. నేను మీరందరితో అల్లాహ్ ప్రమాణము పేరున ఇట్లంటున్నాను. ఎవరైనా ఏదేని హక్కు తీసుకోవలసి యున్నచో ప్రళయ దినము కంటే ముందే ఇక్కడే తీసుకోగలరు. ఇందుకు అకాశి నామము గల ఒక వృధ్ధుడు లేచి ఇట్లు వేడుకొనెను. నా తల్లిదండ్రులు మీకై త్యాగమగుదురు గాక! ప్రతీకారము తీసుకోవాలని అల్లాహ్ ప్రమాణముతో మీరు పదే పదే చెప్పనిచో నేనెన్నడు ముందుకు వచ్చేవాడిని కాదు. నేను ఫలానా యుద్ధములో మీ వెంట యుంటిని. నా ఒంటె హుజూర్ ఒంటె దగ్గరికి వచ్చెను. హుజూర్ పాదమును చుంబించుటకు నేను వాహనము దిగితిని. హుజూర్ కర్ర తీసుకొని కొట్టగా నా భుజమునకు తగిలినది. హుజూర్ ఉద్దేశపూర్వకముగా కొట్టిరా లేదా తమ ఒంటెను కొట్టిరో నాకు తెలియదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇట్లనిరి. "అల్లాహ్ వైభవ సాక్ష్యముగా! అల్లాహ్ ప్రవక్త ఉద్దేశ పూర్వకముగా నిన్ను కొట్టలేడు. అనంతరం ఇంట్లోంచి అదే కర్ర తీసుకొని రావాలని బిలాల్ రజి.తో హుజూర్ సల్లం అనిరి.

హజ్రత్ బిలాల్ రజి. వెళ్ళి హజ్రత్ ఫాతిమా రజి. దగ్గరి నుండి ఆ కర్ర తీసుకొని వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లం ఆ కర్ర అకాశ రజి.కు ఇచ్చి మాతో ప్రతీకారము తీసుకొమ్మని అనిరి. హుజూర్ సల్లం హజ్రత్ అబూబకర్ రజి., హజ్రత్ ఉమర్ రజి.ను కూర్చోబెట్టగా హజ్రత్ అలి రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లం బదులు నాతో ప్రతీకారము తీర్చుకొమ్మని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. అనంతరం హజ్రత్ హసన్ రజి. హజ్రత్ హుసేన్ రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లంతో బదులు మాతో ప్రతీకారము తీసుకొమ్ము. మాతో ప్రతీకారము తీసుకొనుట రసూలుల్లాహ్ సల్లంతో ప్రతీకారము తీర్చుకొన్నట్లేనని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. నీవు ప్రతీకారము తీసుకొమ్మని అకాశ రజి.తో అనిరి. మీ కర్ర నాకు తగిలినప్పుడు నా శరీరముపై వస్త్రము లేకుండెనని అకాశ వేడుకొనెను. హుజూర్ సల్లం తన శరీరము నుండి వస్త్రము లేపిరి. అందుకు ముస్లిములు పిచ్చిగా రోధించడం మొదలు పెట్టిరి. అకాశ మా యజమానిని కర్రతో కొట్టునా అని మనసులో అనుకుంటుండిరి. అకాశ హుజూర్ శరీరమును చూచి, వేగంగా ముందుకు వెళ్ళి వారి శరీరమును ముద్దాడం మొదలు పెట్టి "నా తల్లి దండ్రులు మీకై త్యాగమగుదురు గాక! మీతో ప్రతీకాము తీసుకొను గురించి ఎవరి హృదయము ఆలోచించవచ్చున"ని అనెను. నీవు ప్రతీకారము తీసుకో లేదా నీవు క్షమించవలయునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. "ఓ రసూలుల్లాహ్ అల్లాహ్ కూడ నన్ను ప్రళయ దినమున క్షమించుననే ఆశతో నేను క్షమించినాన"ని అకాశ అనెను. "స్వర్గములో నా సహచరున్ని చూడదలచిన వారు ఈ వృద్ధున్ని చూడవలెనని" నబీ కరీం సల్లం అనిరి. అనంతరం ముస్లిములు అకాశ నుదుటిని చుంబించడం మొదలు పెట్టిరి. నీవు చాలా గొప్ప స్థాయికి చేరినావని అతనికి శుభాకాంక్షలు చెప్పసాగిరి. (మజ్మవుజవాయిద్ సంపుటి 9 పుట 289, దారుల్ కితాబుల్ అరబి బేరూత్).

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"న్యాయమును స్థాపించవలసిన చాలా పెద్ద బాధ్యత ఈ కాలములో అహ్మదీయులైన మనపై గలదు. ఎందుకనగా ఈ కాలపు ఇమామ్‌ను నమ్మినామని మనము ప్రకటించుచున్నాము. అతని బైఅత్‌లో చేరినాము. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇమామ్‌ను న్యాయమూర్తి, నిర్ణేతగా అభివర్ణించిరి. ఆ ఇమామ్ ఈ విశిష్టతలు కలిగియుండడమే కాక వారిని విశ్వసించేవారు న్యాయ గొప్ప ప్రమాణమునకు చేరుదురుని ఆశించబడును.

మరియమ్మ కుమారుడు నిర్ణేత, న్యాయవాదిగా తప్పక అవతరించునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. తెలిపిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 494 బేరూత్)

మరో కథనము ఇట్లు గలదు. హజ్రత్ నబీ కరీం సల్లం గురించి హజ్రత్ అలీ రజి. ఇట్లు తెలిపిరి. వారు సల్లం ఇట్లనిరి. ప్రపంచ జీవితములో ఒక్క రోజు మిగిలి యున్నను అల్లాహ్ తఆలా తప్పక నా వంశములోని ఒక వ్యక్తిని తప్పక పంపును. అతడు ప్రపంచము క్రూరము, హింసతో నిండినట్లే దానిని న్యాయముతో పూరించును.

(అబూ దావూద్ కితాబుల్ ఫితన్ అవ్వల్ కితాబుల్ మహ్దీ)

అనగా ఇమామ్ మహ్దీ రావడం అనివార్యమే. ప్రళయ దినము కంటే ముందు అతను రావలసియున్నది. ప్రళయ దినమునకు ఒక్క రోజు మిగిలియున్నను అతడు ప్రభవించును. మనమెంతో అదృష్టవంతులము. ఇమామ్ మహ్దీని చూచినాము, గుర్తించినాము, అతని జమాఅత్‌లో చేరినాము, ఆఁహజ్రత్ సల్లం ఈ భవిష్యవాణి పూర్తి అగుచుండగా చూచినాము.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇప్పుడు మసీహ్ మౌవూద్ కాలము ప్రారంభమైనది. గతములో భూమి క్రూరము, అక్రమ రక్తపాతముతో నిండినట్లే ఇప్పుడు న్యాయము, శాంతి, సంధితో నిండుటకు అల్లాహ్ తఆలా తప్పక ఆకాశము నుండి తగిన కారణములను ఏర్పాటు చేయును. దీనితో భాగము పొందు ధనికులు, రాజులకు శుభాకాంక్షలు."

(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్– రూహానీ ఖజాయిన్ సంపుటి 17 పుట 19)

అల్లాహ్ తఆలా దుఆ చేయునదేనగా మన వీర ఇమామ్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గొప్ప ప్రయత్నములలో శుభము కలిగించుగాక! త్వరగా ప్రపంచములో న్యాయము ఏర్పాటగుగాక! అశాంతి అంతమగుగాక! ఈ ప్రపంచము ప్రవక్త అభిమాని అనగా ఈ కాలపు ఇమామ్‌ను నిర్ణేత, న్యాయమూర్తిగా స్వీకరించి, వారి ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ నీడన ఆశయము పొందినప్పుడే ఇది సాధ్యమగును.

واٰخردعوناان الحمدللہ رب العلمین

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 13 DEC 2018 Issue No. 50

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.

## " నీతి నిజాయితీ రూపంలో "

⌑ బదర్ యుద్ధములో మక్కా అన్యారాధకులైన బంధీలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ అబ్బాస్ కూడ యుండిరి. బంధీల పర్యవేక్షణ హజ్రత్ ఉమర్ రజి. అప్పగించబడెను. వారు హజ్రత్ అబ్బాస్‌తో సహా ఖైదీలందరి తాళ్లను గట్టిగా బిగించిరి. వారు మస్జిద్ నబ్వీ ఆవరణలోనే బంధించబడిరి. కనుక అబ్బాస్ మూలుగుచుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన అబ్బాస్ మూలుగును విని కలత చెందగా వారి నిద్ర మటుమాయమయ్యెను. అన్సార్‌కు ఏదో ఒక విధముగా ఈ విషయము తెలిసినది. వారు హజ్రత్ అబ్బాస్ తాళ్లను వదులు చేసిరి. తద్వారా వారు మూలగడం మానేసిరి. వెంటనే అబ్బాస్ మూలుగు శబ్దం ఎందకు రావడం లేదని వారగిడిరి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ బాధను గమనించి వారి తాళ్లను వదులు చేసినాము. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది న్యాయమునకు విరుద్ధము. ఇతర బంధీల తాళ్లను కూడ వదులు చేయండి. లేనిచో అబ్బాస్ తాళ్లను కూడ బిగించుము. అప్పుడు అనుచరులు అందరి తాళ్లను వదులు చేసిరి.

⌑ హునైన్ యుద్ధములో 24 వేల ఒంటెలు, 40 వేల మేకలు, 4 వేల ఓఖ్య చాందితో పాటు 6 వేల ఖైదీలు ముస్లిముల చేతికి చిక్కిరి. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నా ఖైదీలు, బనూ అబ్దుల్ ముత్తలిబ్ ఖైదీలను ఎలాంటి పరిహారము తీసుకోకుండానే విడిచిపెట్టుచున్నాను. అన్సార్, ముహాజిర్లు కూడ మేము కూడ ఎలాంటి పరిహారము తీసుకోకుండానే మా ఖైదీలకు స్వాతంత్ర్యము ప్రకటించుచున్నామని అనిరి. ఇక బనీ సలీమా, బనీ ఫరాజ మిగిలిపోయిరి. దాడి చేసిన శత్రువు (అదృష్టముతో చేతికి చిక్కిన) వారి పట్ల ఇంత దయ చూపడం వారి దృష్టిలో విచిత్రముగా యుండెను. వారు తమ భాగములో వచ్చిన ఖైదీలను విడిచిపెట్టలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పిలిపించి, ప్రతి ఖైదీ ధర 6 ఒంటెలుగా నిర్ణయించిరి. ఈ ధరను నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించిరి. ఈ ధరను స్వయముగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించి ఇతర ఖైదీలను కూడ విడిచిపెట్టిరి.

ఈ సంఘటన ఒక వైపు వారి దయకు ఉదాహరణ కాగా మరో వాస్తవమును కూడ తెలుపును. అనగా కొందరు ఖైదీలు తమ బంధవుల వలె విడుదలై అతర ఖైదీలు అలాగే మిగిలిపోవడంను హుజూర్ సల్లం స్వభావిక న్యాయము ఇష్టపడలేదు. కనుక ఇతర ఖైదీల ధరను చెల్లించి వారిని కూడ విడిచి పెట్టిరి.

⌑ ఆంహజ్రత్ సల్లం స్థాపించిన న్యాయ వ్యవస్థలో ఒక రాష్ట్ర ఉన్నతాధికారి, ఒక సాధారణ పౌరుడు సమానమే. ఒక వాజ్యములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునికి వ్యతిరేకంగా దావాదారునిగా వచ్చిరి. తమ దావకు అనుకూలంగా సాక్ష్యము ప్రవేశపెట్టాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసలంతో అనబడెను. ఇందులో హజ్రత్ ఖజీమా బిన్ సాబిత్ (రజి.) హుజూర్ తరపున సాక్ష్యమిచ్చెను. దీని వివరణ సునన్ అబీ దావూద్‌లో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునితో ఒక అశ్వము కొనుగోలు చేసిరి. దాని ధర తీసుకోవడానికి అతన్ని తన వెంట రావాలని అనిరి. వారు వేగంగా రాగా అతడు నెమ్మదిగా వచ్చినందున వెనుక యుండిపోయెను. ప్రజలు అతన్ని కలిసి మాట్లాడగా వారు అశ్వము ధర ఎక్కువ చెప్పిరి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అశ్వమును కొనుగోలు చేసినారని వారికి తెలియదు. గ్రామీణుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పిలిచి మీరు అశ్వమును కొంటారా లేదా నేను మరొకరికి విక్రయించుకోనా ? అని అనెను. వారు ఆగి నేను నీతో ఈ అశ్వమును కొనలేదా ? అని అడిగిరి. గ్రామీణుడు లేదు. దైవ సాక్ష్యముగా నేను దీనిని మీకు విక్రయించలేదని అనెను. వారు విచిత్రముగా ఎందుకు కాదు ? నేను నీతో దీనిని కొన్నాను అనిరి. అయితే ఇందుకు సాక్ష్యము చూపగలరని గ్రామీణుడు అనెను. ఖజీమా బిన్ సాబిత్ ఇట్లనిరి. మీరు దీనిని ఇతనితో కొనుగోలు చేసినారని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. వారు ఖజీమా వైపు తిరిగి నీవు ఏ కారణముగా సాక్ష్యమిచ్చుచున్నావని అడిగిరి. ఓ రసూలుల్లాహ్! మీ ధృవీకరణ వలన అని వారు సమాధానమిచ్చిరి.

ఎంత విధేయుడు, విశ్వసనీయుడై యుండెనీ సాక్షి. ఎంత స్వచ్ఛీలుడు, సత్యుడై యుండెనీ సాక్ష్యము పొందిన వ్యక్తి. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّآلِ مُحَمَّدٍ

⌑ హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల మధ్య గొప్ప న్యాయముతో తీర్మానము చేసేవారు. కాని దీనికి ఇట్లు హెచ్చరించేవారు కూడ. నేను కూడ ఒక మానవున్నే. మీ వివాదములను మీరు నా వద్దకు తీసుకొస్తారు. మీలో ఒకరు తన వాక్చాతుర్యము వలన తన వాదనను గట్టిగా ప్రవేశపెట్టినందున నేను అతని పక్షములో తీర్మానము చెప్పవచ్చును. కాని అక్రమంగా ఏదేని వస్తువు పొందినవాడు అగ్ని ముక్కను పొందినట్లే అగును. అతడు దానిని తీసుకపోవచ్చును లేదా విడిచిపెట్టవచ్చును. (బుఖారి)

⌑ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మూడు రకాల న్యాయమూర్తులుందురు. ఒకరు స్వర్గీయుడు, ఇద్దరు నరకవాసులు. సత్యమును గుర్తించి దాని ప్రకారము తీర్మానము చేయు న్యాయవాది స్వర్గీయుడు. సత్యమును గ్రహించి కూడ అన్యాయముగా తీర్పు చెప్పే న్యాయవాది నరకవాసి. ఇదే విధముగా ఆలోచించకుండా ప్రజల మధ్య తీర్పు చెప్పే న్యాయవాది కూడ నరకవాసే. (అబూదావూద్)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. ఉల్లేఖించిరి. ప్రజల కొరకు న్యాయవాదిగా నియమించబడిన వ్యక్తి కత్తి లేకుండానే వధించబడెను. (తిర్మిజి, అబూదావూద్)

హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ అనస్ రజి. తెలిపిరి. న్యాయవాది పదవిని అడిగి తీసుకున్న వ్యక్తి తన మనసు ఊబిలో చిక్కుకొనును. ఈ పదవి బలవంతముగా ఇవ్వబడిన వ్యక్తిపై ఒకదేవదూత అవతరించును. అతడు అతన్ని సన్మార్గముపై నడిపించును. (తిర్మిజి, అబూదావూద్).

ఏ ధనమును పంచిపెట్టుటలో రసూలె అక్రమం సల్లల్లాహు అలైహి వసల్లంనకు అధికారము యుండెనో అందులో కూడ న్యాయమును పాటించేవారు. కాని కొన్ని ప్రత్యేక కారణముల వలన ఒకరి హక్కును తగ్గించకుండానే మరొకరికి ఎక్కువ ఇచ్చేవారు. హునైన్ యుద్ధము నుండి తిరిగి వచ్చుచుండగా కొందరు అరబ్ నాయకులకు ప్రాధాన్యతనిచ్చుచు సంతోషపెట్టుటకు వారిని బహుకరించిరి. ఈ బహుకరణ, కరుణ వలన ఆ అరబ్ నాయకులు ముస్లిములు కావడమే కాక వారి జాతులు కూడ ఇస్లాంలో చేరినవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతరులు నాకు అధిక ప్రియులైనను నేను కొందరిని ఇస్లాంనకు దగ్గరగా చేయుటకై సంతోషపెట్టుటకు ఎక్కువ బహుకరిస్తాను. (బుఖారి)

కాని ఈ దానములో న్యాయముగా వ్యవహరించలేదని ఒక అవివేకుడు విమర్శించెను. ఈ విమర్శ గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా ఇట్లు మాత్రమే అనిరి. అల్లాహ్, అతని ప్రవక్త న్యాయము చేయక మరెవ్వరు చేయుదురు. అల్లాహ్ తఆలా మూసా (అ) ను కరుణించుగాక! ఇంతకంటే పెద్ద విమర్శ వారిపై చేయబడెను. కాని వారు సహనము పాటించిరి. (బుఖారి).

(10వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz